స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

నంపుటి 15 సంచిక 119 | హైదరాబాద్ | బుధవారం | 9. 5. 1962 | 4 పేజీలు 7 నయాపైసలు

నేపాల్ నూతన రాజ్యాంగ రచనా సంఘం

ఖాట్మండు, మే 8

నేపాల్ నూతన రాజ్యాంగ రచనకై మహేంద్రరాజు నేడు రిగురు సభ్యులుగల సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఆర్థికమంత్రి శ్రీహృదీకేశషా నాయకత్వానగల యీసంఘం జూన్ 1 నాటికి తన నివేదికను సమర్పిస్తుంది ప్రస్తుతము ఉన్న నేపాల్ రాజ్యాంగము ప్రజాస్వామ్య ప్రభుత్వం అధికారములోకి వచ్చినప్పుడు అమలు పరచబడింది. 1960 డిసెంబరులో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని రాజు రద్దు పరచారు. ఇప్పటి రాజ్యాంగ రచనా సంఘములో నేపాల్ అటార్నీ జనరల్, రివిన్యూ కోర్టు ప్రధాన న్యాయమూర్తి, జాతీయ మార్గదర్శకళాఖ కార్యదర్శి కూడా ఉన్నారు.

టెలిఫోన్ తీగల హస్తలాఘవము

కలకత్తా మే 9

ఏప్రిల్ 26న కలకత్తా, బొంబాయి, నాగపూర్, రాయపూర్, జార్సుగూడ, సంబల్‌పూర్, మధ్యప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల సంబంధాల్ని తెగద్రెంచుతూ రాగితీగలు తస్కరించబడినవి. ఏప్రిల్ 25న అసాన్‌సోల్-గయల మధ్య కలకత్తా, న్యూఢిల్లీ, పాట్నా, కాన్పూర్, అలహాబాద్, వారణాసిల మధ్య ఈ చౌర్యమే జరిగింది. ఏప్రిల్ 27న గయా - మీర్జాపూర్ లైన్‌లో కలకత్తా, న్యూఢిల్లీ, కాన్పూర్, అలహాబాద్, వారణాసిల మధ్య ఇదేగతి పట్టింది.

స్వాతంత్ర్య ప్రజాస్వామ్యాల సంరక్షణకే కంకణధారులు కండి

నిగ్రహమూ సర్దుబాట్లు దేశశ్రేయస్సుకు అత్యవసరమని రాష్ట్రపతి డా. ప్రసాద్ సందేశం

సెకండరీ విద్యకై గ్రాంట్స్ కమిషన్

ఏర్పాటుచేయాలని కేంద్రానికి రాష్ట్రఉపాధ్యాయ సంఘం అభ్యర్థన

హైదరాబాదు, మే 8

సెకండరీ విద్యాస్థాయిని పెంచుటకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుచేయు ప్రయత్నాలను సమన్వయ పరచేందుకు, సెకండరీ విద్యా ప్రణాళికవిషయంలో రాష్ట్రప్రభుత్వాలకు నిధులను లభింపజేయుటకు సెకండరీ విద్య గ్రాంట్స్ కమిషన్ నేర్పాటుచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వోపాధ్యాయ సంఘ కార్యనిర్వాహక వర్గం ఒక తీర్మానంద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

ప్రస్తుతం పనిచేయుచున్న విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమిషన్‌రీతిలోనే సెకండరీ విద్యా గ్రాంట్స్ కమిషన్ యుండాలని తీర్మానములో సూచించనైనది.

సామ్యవాద ఉద్దేశ సాధనకు జాతీయ ప్రాతిపదికపై ప్రాథమిక విద్యావిధానాన్ని రూపొందించాలని, అందుకై ప్రాథమిక విద్యాకమిషన్‌ను యేర్పాటు చేయాలని ఉపాధ్యాయ సంఘం మళ్ళీ అభ్యర్థించింది.

గత ఆదివారం ఇచట సమావేశమైన కార్య నిర్వాహక వర్గము రు. 375 వరకు వేతనమున్న ఉపాధ్యాయులందరికి రు. 10 అదనముగాదా.ఏ. యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. గత ఒక సంవత్సరంలోధరలు చాలా పెరిగినందున యీ 10 రూపాయల పెంపు అవసరమని తీర్మానంలో వుంది.

సెకండరీ బోర్డు మొదలగు వివిధ విద్యావిషయక కమిటీలందు రాష్ట్ర స్థాయిలోను, స్టాండింగ్ కమిటీలందు పరిషత్తు, సమితి స్థాయిలలోను ఉపాధ్యాయ సంఘానికి ప్రాతినిధ్యంకల్పించాలని యింతవరకు యెన్ని విజ్ఞాపనలు అభ్యర్థించినా ప్రభుత్వం మౌనీభావం వహించినందుకు మరో తీర్మానంద్వారా అసంతృప్తి వెల్లడించబడింది విద్యా మంత్రి యీవిషయమై ప్రద్ధవహించాలని అభ్యర్థించనైనది.

శ్రీ కె.వి. వారాయణరెడ్డి రాజీనామావల్ల తెలంగాణ తూర్పు నియోజకవర్గం నుండి శాసనమండలికి యేర్పడిన ఖాళీని భర్తీ చేయుటకు జరుగనున్న ఉపఎన్నికలో మాజీ ఎం. ఎల్. ఏ. శ్రీ వి. నరసింగరావును అధికార అభ్యర్థిగా నిలుపుటకు కార్యవర్గము తీర్మానించింది-

వేసవి సెలవులను ఏప్రిల్ 25నుండి జూన్ 10 వరకు గాక మే 1 నుండి జూన్ 15 వరకు యివ్వాలని, పంచాయత్ సమితులందలి ఇతర విస్తరణాధికారులవలెనే విద్యావిస్తరణాధికారులు గూడ వి-డి-ఓ-లుగా ప్రిమోట్ చేయబడుటకర్హులని ప్రకటించాలని, తెలంగాణా స్కేళ్ళకు మాతన స్కేళ్ళను త్వరగా ప్రకటించాలని, మరాఠి, కన్నడ మాతృ భాషగాగల విద్యార్థులకు తెలుగు రెండవ భాషగా పఠించాలని గూడ తీర్మానాలు చేయబడినవి.

ఆల్విన్ కంపెనీలో మరో 86 లక్షల విలువ షేర్లు

కొనడానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, మే 8

ఆల్విన్ మెటల్ వర్క్సులోని వాటా మూల ధనమందు 48.5 శాతం షేర్లు ప్రభుత్వానికి ఉండేట్లుగా చూసేందుకై కంపెనీవారు కొత్తగా వాటాల అమ్మకం ప్రకటించినందున షేర్లు కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఆల్విన్ మెటల్ వర్క్సు కొత్త షేర్లు 68 లక్షలవరకూ ప్రభుత్వం కొనదలిచింది. దీనితో 42 లక్షలు మొత్తం ప్రభుత్వ ధనం ఉంటుంది. ఇప్పుడు కంపెనీ మొత్తం వాటామూలధనం 1.35 కోట్లవుతుంది.

సమగ్ర కౌల్దారీ శాసనం

శాసనసభ జూన్ సమావేశంలో చర్చకు రానున్న వైనం

హైదరాబాదు, మే 8

ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలకు ఉద్దేశింపబడిన సమగ్ర కౌల్దారీ శాసనాన్ని గూర్చి ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి నేడు చర్చించింది. బిల్లును జూన్‌లో శాసనసభలో తిరిగి ప్రవేశపెట్టుటకు నేటి సమావేశంలో నిర్ణయము గైకొనబడింది.

గత శాసనసభా సమావేశంలో ప్రతిపాదింపబడిన సైనమగ్ర బిల్లుపై చర్చ జరుగకుండానే లాప్సయింది. బిల్లును సెలెక్టు కమిటీ కంపాలని మాతన శాసనసభ కోరినదో అలా అంపవలసి వస్తుందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు. వచ్చే బడ్జెట్ సమావేశంలో బిల్లుపై చర్చకు అవకాశం లభించదు గనుక జూన్ సమావేశంలో చేపట్టవలసుతుందని ఆయన అన్నారు.

నగరములోని ఆటోమాటిక్ ట్రాఫిక్ సిగ్నల్స్

ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ ఇంజనీర్ చేతనభ

హైదరాబాద్ మే 8

బెంగుళూరులోని ఇండియన్ టెలిఫోన్ యిండస్ట్రీస్ ఇంజనీర్ శ్రీ బి. జయశంకర్ నిన్న బెంగుళూరు నుంచి యిక్కడికి వచ్చారు.

మోజంజాహీ మార్కెట్, బషీర్‌బాగ్ ప్రాంతాలలో నెలకొల్పబడిన ఆటోమాటిక్ ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పరీక్షించుటలో నిమగ్నులై ఉన్నారు. రోడ్డుపై రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ సిగ్నల్సు పరిణామాన వేళలను పాటించునట్లు యేర్పాటు చేస్తారాయన. బొంబాయి ఢిల్లీ, మద్రాసు, కలకత్తా, మధుర నగరాలలో ఇలాటి సిగ్నల్స్‌ను నెలకొల్పుటకై కృషి చేసిన నిపుణులలో శ్రీ జయశంకర్ ఒకరు. ఆ రీత్యా ఆయన వీటిని అమర్చే విషయంలో తగినంత అనుభవాన్ని పొందిన వ్యక్తి. శ్రీ జయశంకర్ నగరంలో రెండు మూడు రోజులు ఉండి మోజంజాహీ మార్కెట్, బషీర్‌బాగ్ ప్రాంతాలలో నెలకొల్పబడిన ఆటోమాటిక్ ట్రాఫిక్ సిగ్నళ్ళను పరీక్షచేస్తారు.

—..:

అయిలింజన్లు, పంపుసెట్ల నిమిత్తం రైతులకు ఋణాలు

హైదరాబాదు, మే 8

ఇయిలింజన్లు, ఎలక్ట్రిక్ మోటార్ పంపుసెట్లు తక్కువవిద్యుతిని కొనుక్కొడానికి గాను వ్యవసాయదారులకు ఋణాలిచ్చే నిమిత్తం రాష్ట్రప్రభుత్వం 1962-63 సంవత్సరానికి 14.50లక్షలు మంజూరు చేసింది.

కనీసం రెండుగ్యాస్ టర్బయిన్ల సాధనకైనా రాష్ట్రం పూనిక

వీటివల్ల అధికవాడకం సమయంలో 22వేల కిలోవాట్లశక్తి ఉత్పత్తికి అవకాశం

హైదరాబాదు, మే 8

రాష్ట్రంలో ప్రస్తుతం ఎదుర్కొనవలసి వస్తున్న విద్యుచ్ఛక్తి కొరతను పరిష్కరించుకోడానికి అనువుగా ఒక్కొక్కటి 25 వేల కిలోవాట్ల శక్తి ఉత్పత్తి చేయగల నాలుగు ఆయిల్ గ్యాస్ టర్బయిన్‌లు కొనడానికి అవసరమయ్యే విదేశీ మారక ద్రవ్యం మున్నగునవి సమకూర్చిపెట్టాల్సింగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి వ్రాసింది.

ఈ గ్యాస్ టర్బయిన్‌లు ఒక్కొక్కటి కోటిరూపాయల ఖరీదుచేస్తుంది

ఒకవేళ ఈ నాలుగు టర్బయిన్‌లు సత్వరం సంపాదించడం కష్టమయితే ఇప్పుడు అమెరికావద్ద సిద్ధంగా ఉన్న 11 వేల కిలోవాట్ల ఉత్పత్తిశక్తి ఉన్న రెండు గ్యాస్ టర్బయిన్‌లనైనా తక్షణం రాష్ట్రానికి సప్లయి చేయించాలని సూచించబడింది. ఈ టర్బయిన్లయితే 42 లక్షలనుండి 45 లక్షలలోపు ఖరీదు వుంటాయి.

ఈ టర్బయిన్‌ల సాధనకై ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాఖ చీఫ్ ఇంజనీరు నేడు ఢిల్లీ వెళ్ళుతున్నారు. తరువాత విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఎన్ సుబ్బారెడ్డి కూడా వెళ్ళుతారు.

ఈ టర్బయిన్‌లను తెచ్చి నడపాలంటే మామూలుగా థర్మల్ స్టేషన్ నడపడానికయ్యేఖర్చుకు రెట్టింపు అవుతుందని ప్రభుత్వప్రతినిధిఒకరుచెప్పారు

అయితే అనేక లాభాలు కూడా ఉన్నాయట. ఈ ఆయిల్ గ్యాస్ టర్బయిన్‌ల స్థాపన చాలాతేలిక. సాధారణ స్విచ్‌ల ద్వారా వాటిని నడపవచ్చు. ఆపవచ్చు. కాబట్టి కాగావిద్యుచ్ఛక్తి అధికవాడకం ఉండే సమయాలలో అధికోత్పత్తికి వాటిని వినియోగించవచ్చు. నిజానికి ఇప్పట్లో రాష్ట్రానికి కావలసింది కూడా ఇటువంటి పొదుపే అని ప్రభుత్వ ప్రతినిధి వివరించారు.

ఇటువంటి టర్బయిన్‌లు అమెరికా ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్‌లలో వాడుకున్నారు. ఇవి డీసెల్ ఆయిల్‌తో నడుస్తాయి.

.....

కోనగాటిపల్లిలో 178 గుడిసెలు దగ్ధం

దాదాపు లక్ష రూపాయల నష్టం

హైదరాబాదు, మే 8

అనంతపూర్ జిల్లా ప్రొద్దుటూరు తాలూకా కోనగాటిపల్లి గ్రామంలో ఏప్రిల్ 30 న సంభవించిన ఒక అగ్నిప్రమాదంలో 178 గుడిసెలు దగ్ధమైనాయి నష్టం దాదాపు లక్ష వరకూ ఉంటుందని అంచనా వేశారు.

లక్ష్మయమ్మ అనునామె వంటచేసుకుంటుండగా పొయ్యికి సమీపానే ఉన్న వంటచెరకుకు నిప్పంటు కొనడముతో ఈ ప్రమాదం సంభవించిందట.

ఎన్నికల్లో ఖర్చులుతగ్గించుకోవాలనిసూచన

నాగులు నిర్బంధించిన వైమానికుల విడుదల

న్యూఢిల్లీ, మే 8

గత సంవత్సరం ఆగస్టులో నాగ విద్రోహులచే నిర్బంధింపబడిన నల్గురు వైమానికులను మే 6న ఇండియా-బర్మా సరిహద్దులో బర్మాపోలీసులకు నాగులు అప్పగించారని రంగూన్ రేడియో వార్తను ప్రసారముచేసింది.

నలుగురు వైమానికులూ ఆరోగ్యముగానే ఉన్నారనీ వారిని హెలికాప్టర్‌లో రంగూన్‌చేర్చి భారతరాయబార కార్యాలయానికి అప్పగించాలని బర్మా ప్రభుత్వము యోచిస్తున్నది.

— ...

పిల్లవాని ఆత్మహత్య

జహీరాబాద్, మే 8

బిదర్ జిల్లా మర్కుంజా గ్రామంలోని ఉద్దప్పలను 18 సంవత్సరాల పిల్లవాడు గృహచ్ఛిద్రాలవల్ల రైలు క్రిందపడి గత ఆదివారం ఆత్మహత్య చేసుకొన్నాడు.

సౌమ్యమూర్తి రాజేంద్రబాబుకు పార్లమెంటు సభ్యుల వీడ్కోలు సన్మానం

న్యూఢిల్లీ, మే 8

భారత స్వాతంత్ర్య సమీకరణకై ఇతోధిక కృషిసాగిస్తూ జీవితాలనంకితం చేయాల్సిందిగా రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ప్రజాప్రతినిధులకు నేడు వీడ్కోలు సందేశం ఇచ్చారు. భాషా మత ప్రాంత తత్వాలన్నింటినీ విశాలదేశ ప్రయోజనాలకై విడవాడవలసిందనీ ఇందుకై ప్రజలనుద్బోధించవలసిందనీ ఆయన ఎం.పి.లను కోరారు.

నేటి సాయంత్రం పార్లమెంటు భవనం మధ్య హాలులో పార్లమెంటు సభ్యుడు డా॥ రాజేంద్రప్రసాద్‌కు వీడ్కోలు సన్మానంజరిపారు. ఎం.పి ల తరపున స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ డా॥ ప్రసాద్‌కు సన్మానపత్రం సమర్పిస్తూ "ప్రాచీన భారత సంప్రదాయాలు మూర్తీభవించిన వ్యక్తి" అని ఉగ్గడించారు. మీమహోదార గుణాల వల్ల, కేవల నిరాడంబరతవల్ల, విశాల దృష్టి ప్రగాఢమానవతా భావంవల్ల మిమ్ములను రాష్ట్రపతిగా ఎన్నుకొన్నందున అవదనొక ప్రత్యేకసార్థకతాన్ని సంతరించి పెట్టారని సన్మాన పత్రంలో పేర్కొనబడింది' సన్మానపత్రం నిల్కు



వస్త్రంమీద ముద్రించబడి దంతపు కేస్కెట్‌లో ఉంచి బహూకరించబడింది. ఎం.పి. అందరి సంతకాలున్న సుదీర్ఘమైన కాగితపుచుట్ట ఒక తివాచీ కూడా డా॥ ప్రసాద్‌కు ఇవ్వబడ్డాయి.

రాష్ట్రపతి రాగానే జాతీయ గీతాలాపన జరిగి స్పీకర్ హుకుంసింగ్, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ వైకెట్ అల్వాలు పూలమాలలువేసి స్వాగతం చెప్పారు. రాష్ట్రపతి డా॥ ప్రసాద్ కృతజ్ఞతలు తెలుపుతూ ఎం.పి.ల సంతకాలతో ఇచ్చిన కాగితపు చుట్టమ తాను ఎంతోపొందికగా దాచుకుంటానని చెప్పారు. పార్లమెంటు హౌస్ లాన్స్‌లో అల్పాహారవిందు జరిగింది.

రాష్ట్రపతి డా॥ ప్రసాద్ తనప్రసంగములో దేశప్రజాస్వామ్య విధాన పరిపోషణకుఒకసూచనచేశారు. ఎన్నికల్లో అభ్యర్థులు తమ ఖర్చుల్ని తగ్గించాలని ఆయన అన్నారు. అప్పుడే రాజకీయ పక్షాలమీద ముఠాల మీదవారు ఆధారపడడం తగ్గుతుందనీ అప్పుడే ప్రజాస్వామ్య ప్రయోగం విజయవంతమౌతుందనీ డా॥ ప్రసాద్ అన్నారు.

స్వాతంత్ర్య సముపార్జన నాటికన్న ఆర్జించిన స్వాతంత్ర్యం పరిరక్షణకు అధిక త్యాగాలు అధికసేవ అవసరమని డా॥ ప్రసాద్ పేర్కొన్నారు. స్వాతంత్ర్యంతోపాటు గొప్ప బాధ్యతలు మీదపడ్డాయి. బాధ్యతల్ని నిజాయితీతో చాకచక్యంతో సమర్థతతో నిర్వహించుకుంటేనే స్వాతంత్ర్యము నిలుస్తుందని ఆయన అన్నారు

ఆర్థిక విజయసాధనకు జరిగే కృషితోపాటు నైతికాధ్యాత్మిక ప్రగతికికూడా మనము పాటు పడాలనీ దురదృష్ట వశాత్తు ప్రతిచోట మనకుగౌరవము దేకూర్చే విషయాలు సంభవించడములేదని ఒప్పుకోవాల్సి వస్తున్నదనీ ఈ పరిస్థితి తొలగించు కోడము ప్రతివారి ధర్మమనీ డా॥ ప్రసాద్ హెచ్చరించారు

కులమత ప్రాంత భేదాలేకావచ్చు, నదీజలాల పంచాయితీ వ్యవహారమే కావచ్చు, పరిశ్రమల కేటాయింపు విషయమే కావచ్చు- ఏదైనా సాధింపబడాలంటే సహకార సహకరణ కృషి అవసరమని మరిస్తే మన లక్ష్యాన్నే మరచిన వారమవుతామని ఆయన అన్నారు ప్రజాస్వామ్యము ప్రజలకవసరము. ప్రజలమేలు ప్రతిఒక్కరిమేలు కాగలదు. కాని ఏ ఒక్కరి మేలో అందరిమేలుకాజాలదు. ఎన్నో విషయాలలో నిర్లక్ష్యం, అశుభ్రతం సర్దుబాట్లు ప్రజాస్వామ్యములో అవసరము అని డా॥ ప్రసాద్ వివరించారు.

ఇండియావంటి పేద దేశములో ప్రజాస్వామ్యాన్ని విజయవంతం సమర్థవంతము చేయడానికి ఎన్నికలఖర్చులు తగ్గించుకోవాలని ఆయన కోరారు. శ్రీమతి ఆల్వా ధన్యవాదాలర్పించారు.

విద్యుత్తు కోత ఉత్తర్వుపై హైకోర్టులో రిట్ దాఖల్

హైదరాబాద్, మే 8

తెలంగాణాలో విద్యుచ్ఛక్తి వాడకంపై 20 శాతం కోతను అమలుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వానికిగల అధికారాన్ని ఛాలెంజ్ చేస్తూ రాష్ట్రహైకోర్టులో 47 గురు విద్యుచ్ఛక్తి వాడకం దారులు పెట్టిన రిట్టు దరఖాస్తును జస్టిస్ చంద్రశేఖరశాస్త్రి అమోదించారు.

1962 ఏప్రిల్ 1 నుండి తెలంగాణాలో విద్యుచ్ఛక్తి కోత అమలులోకి వచ్చిన విషయం పాఠకులెరిగినదే.

విద్యుచ్ఛక్తికోతను అమలుపరుస్తూ ప్రభుత్వం జారీచేసినఉత్తర్వు రాజ్యాంగములోని 14 వ నిబంధనకు వ్యతిరేకమని 1961 జనవరి 1 కి ముందు ఆతరువాత కనెక్షన్లు ఇవ్వబడిన వాడకదారుల మధ్య విచక్షణకు కారణమవుతున్నదనీ పిటిషనర్‌లు తెలుపుతున్నారు.

జడ్జి ఈదరఖాస్తును డివిజన్ బెంచికి పంపారు. పిటిషనర్ల తరపున శ్రీ వెంకటార్మియ్య వనిచేస్తున్నారు.

.....

యాత్రలలో విద్యార్థుల క్షేమంపట్ల బాధ్యత

వ్యక్తిగతంగా హెడ్మాస్టర్లది, ప్రిన్సిపాళ్ళదేనని విద్యాశాఖ హెచ్చరిక

హైదరాబాద్, మే 8

విద్యాసంస్థల తరపున విద్యార్థుల జట్లు విజ్ఞాన యాత్రలకు వెళ్ళినప్పుడు విద్యార్థుల యోగక్షేమాలు, భద్రతల పట్ల బాధ్యత వ్యక్తిగతంగా హెడ్మాస్టర్లు, ప్రిన్సిపాళ్ళమీదనే ఉంటుందని హెచ్చరికచేస్తూ రాష్ట్ర విద్యాశాఖ ఇటువంటి యాత్రల్లో విద్యార్థులకెట్టి అపాయాలూ సంభవించకుండా అప్రమత్తంగఉండాలనిగట్టిఆదేశాలనిచ్చింది

ఇటీవలగా విజ్ఞాన యాత్రలకు వెళ్ళిన విద్యార్థులలో కొందరు ఈతపోయిగాని ఇతరత్రాగాని మృతిచెందుతున్న వార్తలు వస్తుండడంవల్ల విద్యాశాఖ యీ ఆదేశాలిచ్చింది.

రాష్ట్రపతి డా॥ ప్రసాద్ అభినందన సమారోహం

దంతంతో చేసిన దేశపటం

బహూకృతి

న్యూఢిల్లీ, మే 8

డా॥ సర్వేపల్లి రాధాకృష్ణఅధ్యక్షతన ఏర్పడిన "రాష్ట్రపతి డా॥ ప్రసాద్ అభినందన సమితి" వైదొలుగుతున్న రాష్ట్రపతికి మే 10 న రామలీలా మైదానంలో జరుపనున్న వీడ్కోలు సమారోహం కార్యక్రమం స్థిరీకరించబడింది.

డా॥ ప్రసాద్‌కు యీ సందర్భంగా భారతదేశపు దంతపు పటం బహూకరిస్తారు. రాయల్ బూ భద్రపు సిల్కు వస్త్రంమీద జరీ పోగులతో అల్లిన సన్మాన పత్రం మంచిగందపు కాస్కెట్టులోఉంచి సమర్పిస్తారు. భారతపౌరుల తరపున డా॥ ప్రసాద్‌కు యీ సన్మాన పత్రాన్ని డా॥ రాధాకృష్ణ అందజేస్తారు-

డా॥ ప్రసాద్ ప్రత్యేకమైన ఊరేగింపుతో సభావేదికనుచేర్తారు. ఆయన 12 సంవత్సరాలు రాష్ట్రపతిగా ఉన్నందుకు చిహ్నంగా దారిలో 12 చోట్ల స్వాగత ద్వారాలుంటాయి.

సాయంత్రం 7 గంటలకు ప్రారంభమయ్యే యీ సభ గంటపాటు సాగుతుంది. ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తారు- రేడియో కళాకారుల బృందం సంగీతం వినిపిస్తుంది-

లావోస్ యుద్ధ జ్వాలలపై రష్యాకు బ్రిటన్ ఆక్షేపణ

నాంధాపట్టణం కమ్యూనిస్టు దళాల వశం కావడంతో థాయిలాండ్ ఆందోళన

లండన్, మే 8

లావోస్, ఉత్తర రాష్ట్రరాజధాని నాంధాను కమ్యూనిస్టు దళాలు వశపరచుకొన్న సంఘటనపై రష్యా ప్రభుత్వంతో బ్రిటన్ చర్చించదలుస్తున్నది. బ్రిటిష్ ప్రభుత్వ ఆదేశంపై మాస్కోలోని బ్రిటిష్ రాయబారి రష్యా విదేశాంగమంత్రి గ్రోమికోతో నేడు 20 నిమిషాలు చర్చించారు.

1954 లావోస్ వ్యవహారాలపై జెనీవా సమావేశానికి బ్రిటన్ రష్యాలు సహాధ్యక్షులన్న సంగతి పాఠకులెరిగినదే

మాస్కోలోని బ్రిటిష్ రాయబారి సర్ ఫ్రాంక్ రాబర్ట్ రష్యావిదేశాంగ మంత్రి గ్రోమికోను కలిసి యీ విషయం మాట్లాడాల్సిందిగా గతరాత్రి ఆదేశింపబడినట్లు బ్రిటిష్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు నాంధా నగరపతనం గతమేనెలలో అమల్లోకి వచ్చిన లావోస్ యుద్ధవిరమణకు తీవ్రఉల్లంఘనమనీ మూడు రాజ్యాల అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ లావోస్‌వెళ్ళి ఆ ప్రదేశంలో పరిశీలన జరుపడానికి కమ్యూనిస్టులు అంగీకరిస్తారని ఆశిస్తున్నామనీ ఆ బ్రిటిష్ ప్రతినిధిఅన్నారు.

మలయా ప్రధానితో బోనోమ్ చర్చలు

లావోస్ ప్రధాని బోనోం. ఉప ప్రధాని ఫామినో సవాన్‌లు నేడు కౌలాలంపూర్ చేరారు. మలయా ప్రధాని టంకు అబ్దుల్ రహమాన్‌తో బోనోం ఉత్తరలావోస్ యుద్ధ పరిస్థితుల్ని గురించి గంటన్నర సేపు చర్చించారు. అయితే లావోస్‌కు మలయాసహాయాన్ని గురించి చర్చలు జరుగలేదని మలయావర్గాలన్నాయి.

నాంధా నగరం ఎర్రసేనల వశం

థాయిలాండ్ భద్రతనుగూర్చి కట్టుదిట్టాలు

వియన్‌టైన్, మే 8

ఉత్తరప్రాంతంలోని నాంధానగరం కమ్యూనిస్టు గెరిల్లా శక్తులకు వశమైనట్లు గతరాత్రి లావోస్ ప్రభుత్వం ఒక ప్రత్యేకప్రకటన చేసింది. నాంధా నగర పతనానికిగాను చిట్టచివరిసారిగా కేవలం తైహాసైనికులు విట్మీన్ సైనికులు ఉన్న 19 పటాలాలు పోరాడాయట

నాంధా నుండి లావోస్ సేనలు థాయిలాండు సరిహద్దుల్లోని హూయిసైన్ నగరంవైపు తిరోగమిస్తున్నాయి. నాంధా థాయి సరిహద్దుకు 60 మైళ్ళ దూరంలోఉంది- నాంధా పతనం థాయి సరిహద్దుభద్రతకు ప్రమాదం కాబట్టి థాయి సరిహద్దుల్నిపటిష్ఠపరచుకుంటున్నాయని థాయి రక్షణ మంత్రి జనరల్ థానంట్టికారన్ ఒక ప్రకటన చేశాడు-

పాథెట్ లావో దళాలు అంతకు మునుపు కమ్యూనిస్టు దళాలు ఆయించిన ప్రాంతాన్ని స్వాధీన పరచుకుంటూ నడుస్తాయి. తటస్థవాద నాయకుడు సౌవన్నఫూమా దళాలు కూడా ఈప్రాంతంలో పోరాడలేదని ప్రభుత్వ ప్రకటనలో ఉంది.

నాంధా నగరాన్ని చైనా, ఉత్తవీట్నాం కమ్యూనిస్టు దళాలు ఆక్రమించుకోడం ఘోర దురంతం అన్ని లావోస్ ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొన్నది.

బ్రిటన్, అమెరికాల మధ్య చర్చలు

వాషింగ్టన్, మే 8

ఉత్తరలావోస్‌లోయుద్ధమును విరమింపజేయటకు బ్రిటన్, అమెరికాలు చర్చలు జరుపుచున్నవని అమెరికా విదేశీయాంగశాఖ నిన్న ప్రకటించింది.

నాంధాను కమ్యూనిస్టు అనుకూలసైనికులు వశపరచుకొనుటను గూర్చి విచారించుటకు ముగ్గురు సభ్యులతో గూడిన అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌ను కోరుటకు చర్చలుద్దేశింపబడినవని అధికారులు తెలిపారు.

ప్రభుత్వపక్ష ఉపప్రధాని జనరల్ ఫామీసోపావన్ నిన్న సింగపూర్‌లో "నగరం వామపక్ష సేనలకు వశం కాలేదని తనకు సమాచార మందిందని తెలిపాడు. నాంధాను వామపక్ష సైన్యం విముక్తి పొందించిందని న్యూ చైనా వార్తాసంస్థ వెల్లడించింది. ప్రభుత్వపక్ష సైనికులకు అపారకారత యేర్పడినందున ప్రతిఘటనలేకుండానే నగరాన్ని వశపరచుకొనుట జరిగిందని ఉత్తర లావోస్ తటస్థ సైనిక వర్గాలు వెల్లడించినవి. నాంధామంది ప్రభుత్వపక్ష సైన్యం ఉపసంహరింపబడిందని. పాథెట్ లావో సైనికులుదాడి జరిపి దానిని వశపరచుకున్నారని మొన్న అమెరికా విదేశీయాంగశాఖ ప్రతినిధి యొకరు చెప్పారు. యుద్ధవిరమణను తిరిగి అమలు పరచుటకు బ్రిటన్‌తో సంప్రదిస్తున్నామని అమెరికా విదేశీయాంగశాఖ నిన్న ఒక ప్రకటన చేసింది నాంధాపైచర్య గత సంవత్సరం మేలో కుదుర్చుకున్న యుద్ధ విరమణ ఒడంబడికకు విరుద్ధమని అమెరికా విదేశీయాంగశాఖ ప్రతినిధి లింకోలన్ వైట్ అన్నారు.

... —

మార్చినెలలో పైలటు పాల సరఫరా

సరఫరాపథకం హైదరాబాదు నగర ప్రజలకు 1045356.8 కేజీల పాలను, ఆస్పత్రులు ఇతర సంస్థలకు 67,166.6 కేజీల పాలను సరఫరా చేసింది.

ఇచ్చంపల్లి ప్రాజెక్టుకు మధ్యప్రదేశ్ ఆక్షేపణ

తమ ప్రాంతాలు మునిగిపోతాయని గుల్హాతీ కమిషన్‌కు ఫిర్యాదు చేసిందట

న్యూఢిల్లీ, మే 8

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన ఇచ్చంపల్లి ప్రాజెక్టు వలన మధ్యప్రదేశ్‌లోని కొన్నిప్రాంతములు జలమయమవుతాయని అంటూ మధ్యప్రదేశ్ ప్రభుత్వం గుల్హాతీ కమిషన్‌కు ఒక మెమోరాండం అందజేసిందట.

కృష్ణా-గోదావరి నదీజలాల వినియోగాన్ని గురించిన సమస్యపైమధ్యప్రదేశ్ ఫిర్యాదువిషయం నేడు లోకసభలో ఇరిగేషన్ మంత్రి నాఫీజ్‌మహమ్మదు ఇబ్రాహిం తెలిపారు.

ఈ ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి వ్యవహారం ఇంకా ప్రారంభికదశలోనే ఉందనీ ప్రాజెక్టు నివేదిక యే తయారు కాలేదనీ కేంద్రమంత్రి ఇబ్రాహిం వివరించారు.

జాతీయ సమైక్యతా మండలి సమావేశం

జూన్ 2,3 తేదీలలో ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 8

గడచిన సెప్టెంబరులో జరిగిన జాతీయ సమైక్యతా మహాసభ ఏర్పాటు చేసిన జాతీయ సమైక్యతామండలి ప్రథమ సమావేశం జూన్ 2,3 తేదీలలో జరుగుతుందని రాజ్య సభలో కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదుర్ శాస్త్రి ప్రకటించారు. జనరల్ ఎన్నికల దృష్ట్యా ఇంతకన్న ముందే ఈ సమావేశం జరిగే అవకాశాలు లేకపోయినవని ఆయన తెలిపారు.

ఈ జాతీయ సమైక్యతా మండలి జాతీయ సమైక్యతా మహాసభ కార్యవర్గం క్రింద కొక్కటిగా మహాసభ నిర్ణయాల్ని అమలుపరచడానికి పూనుకుంటుందని ఆయన చెప్పారు. నిపార్టులు తీర్మానాల అమలునకు రాష్ట్రాలలో కూడా కమిటీ వేస్తారా అన్న ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ శాస్త్రి ఆ విషయం మండలి సమావేశంలో ఆలోచిస్తామని రాష్ట్రాల ముఖ్య మంత్రులంతా తమమంత్రి సభ్యులేనని చెప్పారు

జాతీయ సమైక్యతా సాధనకు స్వచ్ఛంద సంస్థల కృషికూడా తప్పక ఆహ్వానించబడగలదని శ్రీ శాస్త్రి అన్నారు.

.....

కమ్యూనిస్టులకు ఉద్యోగాలివ్వరా?

అలాంటి ఆదేశాలేమీలేవని

కేంద్ర హోంమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 8

కమ్యూనిస్టులకుగాని వారి పాలు భూతిపరులకుగాని ఉద్యోగాలివ్వవద్దని రాష్ట్రప్రభుత్వాలకిట్టి ఆదేశాలూ ఇవ్వబడలేదని నిన్న రాజ్యసభలో హోం మంత్రి శ్రీ లాల్ బహాదర్ శాస్త్రి శ్రీ ఎం.ఎస్. గోవిందస్ వారియర్ ప్రశ్నకు జవాబుగాచెప్పారు

ఉద్యోగం ఇచ్చేముందు అభ్యర్థి చరిత్రను శీలాన్ని గురించి తెలుసు కోవడము ప్రభుత్వ ధర్మం. కేవలం రాజకీయాభిప్రాయాలు కారణముగా ఎవరికీ ఉద్యోగానికి అనర్హత ప్రకటించబడదు ఉద్యోగంలో చేరితే అవిశ్వాస పాత్రంగా ప్రవర్తించే అవకాశాలుఉన్న వారికి ఉద్యోగాలివ్వబడవుఅని ఆయన అన్నారు. ప్రభుత్వోద్యోగి అయినవారు ఏ రాజకీయ పక్షము తోనూ సంబంధాలు పెట్టుకోరాదని నిబంధన ఉంది. కాని ఎవరేయిదా రాజకీయ పక్షాలతో సంబంధాలున్నట్లు తెలిస్తే మూర్తం ప్రభుత్వం విచారణలు జరిపిస్తుంది.

కమ్యూనిస్టుల చట్టాలకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు ఉద్యోగాలు నిరాకరించారన్న ఆరోపణ అత్యంత మని మంత్రి శ్రీ శాస్త్రి తెలిపారు.

పాత హైదరాబాదులో పాడుపడ్డ గుళ్ళు

జూదగృహాలుగాను, పశువుల కొట్టాలుగాను వినియోగం

హైదరాబాదు, మే 8

రాష్ట్ర దేవాదాయశాఖ సహాయమంత్రిణి శ్రీమతి టి ఎన్ సదాలక్ష్మి గత ఆదివారంనాడు పాత హైదరాబాదు నగరంలోని పురాతన దేవాలయాలను సందర్శించారు వీటిలో ఆరు దేవాలయాలు పాడుపడ్డ స్థితిలో వున్నట్లున్నా అవి పశువుల శాలలుగాను, జూదగృహాలుగాను వినియోగపడుచున్నట్లున్నా ఆమె గమనించటం జరిగిందట ఈ ఆరుదేవాలయాలకు చెందిన భూములు అనధికార వ్యక్తుల దురాక్రమణలో వున్నట్లు దేవాలయాల మంత్రిణికి తెలియ జేయబడినది.

ప్రప్రథమంగా రాష్ట్ర సహాయ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి పాత హైదరాబాదు నగరంలోని కొన్ని దేవాలయాలను సందర్శించే వుద్దేశంతో మొన్న సాయంత్రం కొందరు మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులతో కలసి పర్యటన జరిపారు. మీర్ జుమ్లా టాంక్, ఖన్లమ్మెట్ చంద్రాయనగుట్ట ఉస్మాన్‌గూడా ప్రాంతాలలోని దేవాలయాలను సందర్శించి వాటి పరిస్థితులను ఆ దేవాలయాలలోని బావులు అధ్వాన్నస్థితిని గమనించారు.

కొన్ని దేవాలయాలలో పట్టిలో చేయబడ్డ దేవతా విగ్రహాలను మరికొన్నిచోట్లవున్న రాతి విగ్రహాలను మరికొన్నిచోట్ల వుంచబడ్డ బసవుకొద్దిపాలరాతి విగ్రహాలను దేవాలయాలమంత్రిణి తిలకించి యీ దేవాలయాలు పూర్వపు ఔన్నత్యంతో తులతూగేటట్లు ప్రయత్నించగలమని హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

నాగప్రాంతంలో ఐ. ఎ. ఎఫ్. విమాన ప్రమాదం

కలకత్తా, మే 8

నాగప్రాంతంలో నిన్న ఉదయము ఐ. ఎ. ఎఫ్. డకోటావిమానం పర్వత ప్రదేశంలో కూలిపోయింది దానిలో గల వైమానిక సిబ్బంది 8మంది చనిపోయిన టారని నిబ్బంది చెబుతున్నది.

ఈ విమానం సామాను పడవేసే పనిలో నిమగ్నమై ఉండెను.

శుభకృత్ సం॥ వైశాఖ శు॥ షష్ఠి
తా 8-37 పునర్వసు రా 7-29
ఉ॥ వ 7-2 మొ॥ 8-49 వ॥ కు
తె॥ వ 4-19 నుంచి
(శాలివాహన శకము: 19-2-1884)
9-5-1962 బుధవారము

"అమరులు విమల
శ్రద్ధాసమేతములు
గాని శాపసత్వము
గ్రతుమత్త్వము
గైకొనరాసునిశేషము
గలిగిన మెత్తురది
ప్రశస్తం బనఘా."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

9 మే 1962

బుధవారము

ఉత్తర సరిహద్దులపై కట్టు దిట్టాలు

కొద్ది రోజుల క్రిందట సరిహద్దు తగాదాను గురించి కమ్యూనిస్టు చైనా పంపిన లేఖ మన దేశములో కొంత ఆందోళనకు కారణమైనది. ఈ లేఖలో సరిహద్దులపై మన కావలాదళాలను ఉపసంహరించ వలెనని కమ్యూనిస్టు చైనా కోరినది. మన దళాలను ఉపసంహరించక పోయినచో తమ దళాలుకూడ సిద్ధము కాగలవని, సంఘర్షణలు జంగే ప్రమాదముకలదని చైనా కమ్యూనిస్టు ప్రభుత్వము బెదరించినది. బెదరింపులతో నిండిన యీ లేఖాంశములను గూర్చి పార్లమెంట్ ఉభయ సభలలోను సభ్యులు మిక్కిలి ఉత్సుకతను కనబరచినారు. ప్రధాని శ్రీజవహర్లాల్ నెహ్రూ చైనా బెదరింపులకు భయపడవలసిన అవసరము లేదనియు, భారత ప్రభుత్వము ఉత్తర సరిహద్దులపై యెట్టి అవాంతర పరిస్థితి నైనా యెదుర్కొనుటకు సంసిద్ధముగా నుండగలదని స్పష్టముగా పార్లమెంట్ లో ప్రకటించియున్నారు. ప్రధాని గావించిన యీ విస్పష్ట ప్రకటన ప్రజలలో వ్యాపించిన భయాందోళనలను సంపూర్ణముగ తొలగించగలదని ఆశించవచ్చును.

మన దేశమునకు కమ్యూనిస్టు చైనాకు మధ్య రెండువేల అయిదు వందలమైళ్ళ పొడవున సరిహద్దు రేఖ వ్యాపించి యున్నది. ఇంత పెద్ద సరిహద్దు రేఖపై అడుగడుగున కాపలా సైనికులను నిలుపుట సామాన్యమైన విషయము కాదు. ఈ సరిహద్దు ప్రాంతమంతా వేలకొలది అడుగుల యెత్తుగల మంచు కొండలతో నిండియున్నది. దుర్గమమైన యీ మంచుకొండలపై అధునాతనమైన శాస్త్రీయ పరికరాలు లేకుండా అయిదు నిముషాలుకూడ జీవనము గడువదు. రెండు సంవత్సరాల క్రిందటి వరకును యీ మంచుకొండల ప్రాంతములో మానవులు సంచరించుటకు అవసరమైన రోడ్లు యితర రవాణా సౌకర్యాలు యేమాత్రమునులేకుండెననియే చెప్పవచ్చును. కమ్యూనిస్టు చైనా దురాక్రమణ ఫలితముగ హిమ పూరితమైన ఉత్తర సరిహద్దు ప్రాంతములో మన దేశము తగిన రక్షణ చర్యలను గైకొనవలసి వచ్చినది. అయితే ఉత్తర సరిహద్దులో మన రక్షణ బలాలు, కాపలా శిబిరాలు ఉండుట కమ్యూనిస్టు చైనాకు యెంతమాత్రమును యిష్టము లేదు. మన దేశము సరిహద్దుల రక్షణకు చర్యలనీ గైకొన్నచో తనవిస్తరణవిధానము, దురాక్రమణవాంఛ నిష్ప్రయోజనము కాగలవని కమ్యూనిస్టు చైనా భయము. అందుచేతనే గడచిన సంవత్సరము ఢిల్లీలో చౌఎన్‌లై మన ప్రధానితో జరిపిన సంప్రదింపులలో యిరుపక్షాలవారును సరిహద్దులనుండి రక్షణ బలాలను ఉపసంహరింప వలెనని ఒక విచిత్రమైన ప్రతిపాదననుచేసినాడు. ఈ ప్రతిపాదనను భారత ప్రభుత్వము అంగీకరించ లేదు. ఇటువంటి ప్రతిపాదనలతో కూడిన కమ్యూనిస్టు చైనా మాటలను విశ్వసించుట కష్టము. ఇదివరకే కమ్యూనిస్టు చైనా మనకు విశ్వాస ద్రోహము గావించి మనభూభాగములోని పన్నెండు వేల చదరపుమైళ్ళను దురాక్రమణ గావించినది.

ప్రధాని యిటీవల పార్లమెంటులో చేసిన ప్రకటనయందు మన సరిహద్దు భూభాగాలనుండి రక్షణ దళాలను వెనుకకు రప్పించే ప్రశ్నే ఉదయించదని అసందిగ్ధముగ ఉద్ఘాటించివారు. కొద్దిరోజుల క్రిందటి వలె యీవాడు మనసరిహద్దుల పరిస్థితిశత్రుభేద్యముగాలేదనియే చెప్పవచ్చును. కమ్యూనిస్టు చైనా నానుండి వచ్చు యెట్టిదాడి నైనా త్రిప్పికొట్టగల బలమును యీవాడు మన సరిహద్దు బలాలు సంతరించు కొన్నవి. కమ్యూనిస్టు చైనా వెనకటి వలె యిక మన సరిహద్దులను ఉల్లంఘించి దురాక్రమణను గావించలేదు. సరిహద్దుల రక్షణకు, పటిష్ఠతకు భారత ప్రభుత్వము పెద్దయెత్తున సన్నాహాలను గావించుచున్నది. ఉన్నత శ్రేణి పరిశీలకుల ద్వారా అందుచున్న వార్తలప్రకారముకమ్యూనిస్టు చైనా, పాకిస్తాన్‌లుకలిసి కట్టుగా మన సరిహద్దులపైదాడి జరిపివా తట్టుకొని త్రిప్పికొట్టగల శక్తి సామర్థ్యాలను మనరక్షణ బలాలు కలిగియున్నవి. సరిహద్దు అరక్షణకు బ్రహ్మాండమైన బృహత్పథకాలు, సైనిక వ్యూహాలు గూడ అమలు జరుగుచున్నట్లు వార్తల వలన తెలియుచున్నది. మనదేశ రక్షణకు యిట్టి చర్యలు యెంతో అవశ్యకమైనవి. మన దేశ స్వాతంత్ర్యము భద్రముగా నున్నప్పుడే మనము ప్రపంచ శాంతి కొరకు పరిశ్రమించ గలము.

—...

జర్మనీలోని ఫ్రెంచి సైనికాధికారుల అరెస్టు

పారిస్, మే 8

జర్మనీలోని ఫ్రెంచి సేనలకు చెందిన అనేకమంది ఉన్నతాధికారులు అరెస్టు చేయబడ్డారు ప్రభుత్వానికి వ్యతిరేకముగా రహస్య సైనిక సంస్థ నడుపుతున్న కుట్రకుతోడుగా తమ సైన్యాన్ని త్రిప్పదలిచిన ప్రయత్నాన్ని పసికట్టి ప్రభుత్వం వీరిని అరెస్టు చేసింది

మాజీ కర్నల్ అంటోని ఆర్గోడ్ జర్మనీలో ఉండి సాగిస్తున్న ఫ్రెంచి ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలపై విచారణలు ముగిసినపిమ్మటమరికొన్ని అరెస్టులు జరుగవచ్చునని తెలుస్తున్నది. ఈ విచారణకు సంబంధించి బదారుగురు ఫ్రెంచి సైనికాధికారులు ఉండి ఉండవచ్చునట.

నిన్న సాయంత్రం వెల్వడిన ప్రెస్సే పత్రిక కథనం ప్రకారం ఇద్దరు జనరళ్ళతోపాటు 18గురు ఆఫీసర్లు అరెస్టయినట్లు తెలుస్తున్నది.

—

సహారాలో ఫ్రెంచి అణ్వస్త్ర ప్రయోగం

పారిస్, మే 8

సహారా ఎడారిలో ఫ్రెంచి ప్రభుత్వం మే 1 వ భూగర్భసుడోక్ అణ్వస్త్రాన్ని ప్రేల్చినట్లు ఇక్కడ అధికార వర్గాలద్వారా తెలిసింది.

జూన్‌లో మళ్లీ భద్రతా సంఘ సమావేశం?

కాశ్మీర్‌ను గురించి తిరిగి ఆందోళనకు పాకిస్తాన్ ప్రతినిధివర్గం తగిరధ ప్రయత్నాలు

న్యూయార్క్, మే 8

జూన్‌లో ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధిసభ ప్రారంభం కాబోయేముందు ఇంకోసారి భద్రతా సంఘం సమావేశమై కాశ్మీర్ సమస్యను చర్చించ వచ్చుననుకుంటున్నారు.

భద్రతా సంఘంలో మరోసారి ఆందోళనకు తమ ప్రచారానికి అవకాశంనిమిత్తం పాకిస్తాన్ లాబీవర్గాలు అన్నదే కృషి ప్రారంభించాయి. మరో 14 దేశాల్లో భద్రతా సంఘ సమావేశం జరిపిస్తామని భద్రతాసంఘ ప్రతినిధివర్గంలోని 11 మంది సభ్యుల్లో 7 గురు తమ పరువు ప్రతిష్ఠలు ఒడ్డి అయినా ప్రయత్నించి సాధిస్తామని పాకిస్తాన్ ప్రభుత్వానికి హామీ ఇచ్చారని తెలుస్తున్నది తర్వాత 14 దినాలలోగా జూన్‌లో సమితి సర్వ ప్రతినిధిసభా జరిగే ముందుగా భద్రతా సంఘ సమావేశమయ్యే సూచనలున్నట్లు అవగతమౌతున్నది.

పాకిస్తాన్ బలాన్ని తట్టుకోడానికి ఇండియా రష్యామంది పైటర్ విమానాలు కొనదలిచిన పరిస్థితికి కినిసి అమెరికా తననుబలపరుస్తుందన్న పాకిస్తాన్ అభిప్రాయం వృథాఅయింది ఏరాజ్యమైనా కోరి కోరి భద్రతా సంఘ సమావేశాన్ని ఏర్పాటు చేయించుకోవచ్చు. కాంతికి భంగకరంగా ప్రవర్తించిన రాజ్యమే భద్రతా సంఘ సమావేశాన్ని తమ శాంతికి భంగకలుగుతున్నదనే సాకుతో కోరి ఏర్పాటు చేసుకోదలిస్తే లాభిస్తుందా అని కొన్ని వర్గాలు అనుమానము వెల్లడిస్తున్నాయి.

పాకిస్తాన్ ప్రభుత్వమే కొందరు విదేశీ పరిశీలకుల్ని తన ఆధీన కాశ్మీర్ ప్రాంతానికి తీసుకువెళ్ళి పర్యటింపజేసింది. ఈ పర్యటన సందర్భంగా ఆజాద్ కాశ్మీర్ పౌరులు తమకు "స్వేచ్ఛ" లభించడమే కాశ్మీర్ సమస్యా పరిష్కారమార్గమని సూచిస్తూ విదేశీ పరిశీలకులకు తెలిపారట. ఆజాద్ కాశ్మీర్ వాసులు ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ కనిక పరిపాలనను ఆమోదించే స్థితిలో లేరని యీ సూచనలవల్ల తెలుస్తున్నది

కాశ్మీర్ సమస్యపై భారత ప్రతినిధి శ్రీ కృష్ణమీనన్, పాకిస్తాన్ ప్రతినిధి ఖఫరుల్లాఖాన్‌లు కూలించిన ప్రకటనలు పరిశీలించడానికి తమకు వ్యవధి అవసరమని అమెరికా బ్రిటన్‌ల ప్రతినిధులు కోరడంతో భద్రతా సంఘ సమావేశం గత శుక్రవారంనాడు నిరవధికంగా వాయిదా పడింది.

—

లండన్‌లో జాతీయ నాటక మందిరం

లండన్, మే 8

జాతీయ నాటక మందిరం నిర్మాణ పథకాన్ని విరమించ ప్రభుత్వం అమోదించే పక్షంలో జాతీయ నాటక మందిరం ఒపేరా భవనాల నిర్మాణానికి థేమ్సునది దక్షిణ ఒడ్డున రెండు స్థలాలను ఇవ్వాలని లండన్ కౌంటీ కౌన్సిల్ నిర్ణయించినది.

ఈ పథకానికి పౌ 10 00,000 లు పార్లమెంట్ ఇదివరకే మంజూరు చేసినది. జాతీయ నాటక మందిరాల ఉన్మాది మండలి, ఆర్ట్స్ కౌన్సిల్ సలహాల సమసరించి, ఈ పథకం గురించి ప్రభుత్వం నిర్ణయం చేస్తుంది

.....

కేంద్రనూతన మంత్రుల ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, మే 8

కేంద్రప్రభుత్వంలో నూతనముగా నియమింపబడిన యిద్దరు స్టేట్ మంత్రులు. 10 మంది డిప్యూటీ మంత్రులు యీ ఉదయం రాష్ట్రపతి భవనములో ప్రమాణాలు స్వీకరించారు.

ప్రధాని నెహ్రూ ఇతర మంత్రులు హాజరయ్యారు. డా॥ రాంసుభాగ్ సింగ్ (స్టేట్ మంత్రి), శ్రీదినేశ్ సింగ్ (డిప్యూటీ మంత్రి)లు హిందీలోను మిగిలినవారు ఇంగ్లీషులోను ప్రమాణాలు స్వీకరించారు.

—

ఫిలిప్స్ యిండియా సంస్థ డివిడెండ్

కలకత్తా, మే 8

కలకత్తాలో ఈనెల 2 వ జరిగిన ఫిలిప్స్ ఇండియాలిమిటెడ్ డైరెక్టర్ల సమావేశంలో సంస్థ తరపున గత డిసెంబరు 31 తో ముగియు సంవత్సరానికి టాక్సులు లోబడి డివిడెండ్ యివ్వడానికి నిశ్చయిస్తూ వర్సీ షేర్ 14 వ జరుగనున్న సంస్థ వార్షిక సర్వసభ్య సమావేశానికి సిఫార్సు చేశారు.

విస్తృత పౌష్టికాహార పథకం

అళయాలు, ఇతర వివరాలు

హైదరాబాద్, మే 8

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "విస్తృత పౌష్టికాహార పథకాన్ని" యునిసెఫ్ ఆహార వ్యవసాయ సంస్థ ప్రపంచ ఆరోగ్య సంస్థల సహకారముతో రాష్ట్రంలో అమలుజరుపుతున్నది.

ఈ పథకం ఆశయాలు ఇవి:

1 బలవర్ధకాహార వర్గాలయిన తోళ్ళు, గుడ్లు, పప్పులు, కేవలు కాయగూరల ఉత్పత్తిని గ్రామాలు, పాఠశాలలు, గృహాలలో అధికంచేయటం

2 అధికంచేసిన ఉత్పత్తులను గర్భిణీ స్త్రీల ఆరోగ్యాభివృద్ధికి, పసిపిల్లల పిల్లలకు, చిన్నపిల్లలకు స్త్రీల కమిటీలవంటి సమాజాభివృద్ధి సంఘాల ద్వారా పంపకం చేయటం.

3. సమాజాభివృద్ధి ఉద్యోగుల ఆరోగ్య శాఖోద్యోగులు, మాతృసంఘాలు పాఠశాలద్వారా పౌష్టికాహార విద్యాకార్యక్రమాల నిర్వహణ.

4. పై అవసరాలకయి తగినంత మంది ఉద్యోగులకు శిక్షణ ఇవ్వటం.

ఈ పథకాన్ని మూడేళ్ళ పాటు అమలు జరపడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం బాస్-రికరింగ్ ఖర్చుక్రింద రూ. 20, 20, 506 లను రికరింగ్ ఖర్చుక్రింద రూ. 15, 88, 950 లను కేటాయించింది.

ఈ పౌష్టికాహార అభివృద్ధికి ప్రజారోగ్యం, వ్యవసాయం, పశుసంపద, మత్స్యపరిశ్రమ, పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్, వైద్యసౌకర్యాలు స్త్రీ సంక్షేమ, సమాచార పౌర సంబంధాల శాఖల వంటి శాఖలుచేసే కృషిని సమన్వయించడానికి పరిపాలనా విషయకంగా డెవలప్‌మెంట్ కమిషనర్ బాధ్యత వహిస్తారు.

ఈ పథకం జిల్లాకు గ్రామాల స్థాయిలో దిగువకార్యక్రమాలుఉంటాయి. [illegible] అవసరాలతోట [illegible] శక్తి యూనిట్ స్థాపన. అభివృద్ధి 2 ప్రాథమిక ఆరోగ్యశాఖ ద్వారాలోని వైద్యశాఖాధి కారులచేత ఎపిహెల్త్ మండలి ప్రతినిధులకు, మెటర్నిటీ అసిస్టెంట్లకు, ముఖ్యసేవికల ద్వారా గ్రామలక్ష్మీలకు శిక్షణను స్థారికంగా ఏర్పాటుచేయడం. 3. సమాజాభివృద్ధి పథకంక్రింద అహారాన్ని పంచిపెట్టడం, పంచాయతీ సమితుల బాధ్యత. ఈ పథకంలో పాల్గొనే జిల్లా రాష్ట్ర స్థాయి శాఖలమంచి సాంకేతిక సహాయాన్ని తీసుకొని మండలాభివృద్ధి అధికారి పరిపాలనా విషయకముగా బాధ్యతవహిస్తాడు.

ఈ పథకాన్ని 1960- 63 వరకు మూడేళ్ళపాటు నిర్వహిస్తారు. విశాఖపట్నం జిల్లాలోని కోరుకొండ్ల బ్లాకు, నల్గొండజిల్లాలోని భువనగిరి నెల్లూరు జిల్లాలోని తోటపల్లి గూడూరు చిత్తూరు జిల్లాలోని కల్కిరి- మొత్తం నాలుగు బ్లాకులలోని 40 గ్రామాలను 1960వ సంవత్సరానికి ఎన్నుకున్నారు. 1961 62 సంవత్సరంలో యీ పథకాన్ని మరొక 8పంచాయతీ సమితులలోని శ్రీకాకుళం జిల్లాలోని గార తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట గుంటూరు జిల్లా యిమ్మని. కడపజిల్లా కోయిలకుంట్ల, కర్నూలుజిల్లా కోడుమూరు, నిజామాబాద్ జిల్లా బాన్సువాడ, వరంగల్ జిల్లా మహబూబాబాద్ బ్లాకులు- 8 గ్రామాలకు విస్తరించనేశారు. 1962-63 సంవత్సరానికి కృష్ణాజిల్లా మాజేరు, పశ్చిమగోదావరిజిల్లా కొవ్వూరు, అనంతపూరు జిల్లా కొడెగనపల్లి, మహబూబ్ నగర్ జిల్లా షాద్‌నగర్, కరీంనగర్ జిల్లా గంగాధర, హైదరాబాద్ జిల్లా మేడ్చెల్, ఆదిలాబాదుజిల్లా లక్సెట్టిపేట మంచిర్యాల, ఖమ్మం జిల్లా కల్లూరు బ్లాకులలోని మరొక 60 గ్రామాలలో యీపథకాన్ని ప్రారంభిస్తారు. మూడవ సంవత్సరం చివరకు యీపథకంవల్ల 20 జిల్లాలలో నిర్ణయించిన 30 పంచాయతీ సమితులలోని 2 వందల గ్రామాల ప్రజలు లాభం పొందుతారు.

.....

విశలవాడి లంబాడా తండాలో అగ్ని ప్రమాదం

మదురూరు, మే 8

మదురూరు తాలూకా విశలవాడి గ్రామానికి చెందిన లంబాడా తండా ప్రాంతంలో యీనెల 3వ ఒక అగ్ని ప్రమాదం సంభవించి 16 ఇళ్ళు కాలిపోయాయి. దాదాపు 10 వేలరూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేయబడింది. అగ్నిప్రమాద బాధితులకు శ్రీ శివదాససింగ్ తక్షణ సహాయం చేశారు. మదురూర్ పంచాయతిసమితిఅధ్యక్షుడు పరిస్థితులు పంచిపెట్టారు.

అమధ్య ఒకసారి రైల్లో ప్రయాణం చేస్తుంటే ఒక మద్రాసాంధ్రుడు తటస్థపడ్డాడు మంచిచదువుకున్నాయన. అన్ని విషయాలూ అళింపు చేసుకొనే ఆయన; ఆయన చెప్పాడు— మద్రాసు రాష్ట్రంలో బలమున్న ప్రతిపక్షాలన్నీ కూడా ప్రభుత్వ వ్యవసాయం చెప్పుచేతుల్లో ఉంటాయని. మద్రాసు రాష్ట్రానికి ఏదయినా కర్మాగారము గాని, ఫ్యాక్టరీగాని ఆర్థిక సహాయం గాని పొందించాలంటే ప్రభుత్వ వ్యవసాయం ప్రతిపక్షాలచేత ఆందోళనలు ఆర్గనైజ్ చేయించి ఫలితాలు పొందించిన తర్వాత ఆ ఆందోళనల్ని ఆణచివేసినట్లు చేస్తుందట. యిదినిజమో కాదో కాని మద్రాసురాష్ట్రంలో ఆందోళనలే తక్కువ కాని ఏమీ లేకుండా ఒక్కసారిగా ఉద్యమాలులేవడం లేదనట్లు కూడా వలసుగుకి తెలియకుండానే అణగిపోవడంకూడా ద్రు ప్రతిపక్షాలు అలా ప్రభుత్వోద్యోగులకు ప్రజాశ్రేయస్సాధనకు సాయపడడంకూడా అదో అదృష్టమే. మన రాష్ట్రంలో ప్రతిపక్షాలూ ఉన్నాయి. ఎంతకూ వ్యక్తిగతదృష్టితప్ప ప్రజాసేవా దృష్టి వాటికిలేదు ప్రభుత్వంమంచిచేస్తున్న పాయపడవు. సరే చెడు తలపెడితే ఘోరనష్టాలుకలగకుండా చేయగలవు

మద్రాసు రాష్ట్రంలో వాళ్ల ప్రాంతీయ భాష తమిళాన్ని పూర్తిగా అధికారభాషగా చేసేశారు. ప్రభుత్వ కార్యక్రమాలన్నీ తమిళంలోనే ఉంటాయి. ఎక్కడచూసినా సైన్‌బోర్డులన్నీ తమిళంలోనే దర్శనమిస్తాయి. కాని మనరాష్ట్రంలో తెలుగును అధికారభాషగా ప్రకటించి ఎన్నేళ్ళయింది? ఫలానామంత్రి తెలుగులోనే ఫైళ్ళమీద ఉత్తర్వులు చేస్తారని వార్తలుగా చదువుకొని "అలాగా" అనుకొనే స్థితిలోనే మనమున్నాం. మన ప్రభుత్వాధికారులున్నారంటే వాళ్లు ముందు ఇంగ్లీషునుప్రతిలుచదివి, తర్వాత పక్కులోముకొంటారు. తెలుగు పత్రికలకు వార్తలు పంపించి కూడా అవి పచ్చాయోలేదోనని మళ్ళీ అపత్రికలవాళ్ళనే కనుక్కుంటూ ఉంటారు తెలుగుపత్రికలు చదివితే అలాపైపైనా మన అధికారులకు— ఇన్నాళ్ళ అధికారభాషా పరిపాలనలోనూ— అర్థంలేదు మరి! ఏంచేస్తాం? పైగా ఇది బహుభాషా రాష్ట్రమంటారు. నిజానికి తెలుగులో పాలనకు మస్లీములుగాని ఇతరులుగాని ఏమీ అభ్యంతరం కారు పాపం, మనం తెలుగువేర్పి తీరాలన్న తత్వం వాళ్ళల్లో ఉంది వాళ్ళు వ్యతిరేకించడమే లేదు. ఎంతకూ వాళ్ళ పేరు చెప్పుకొని మనతెలుగు "వైట్ కాలర్డు ఆఫీసర్లే" సరిగా తెలుగు చదవడం రాకపోవడం మన "ఎడ్యుకేటెడ్ ఆఫీసర్లే" తెలుగు నిజమయిన అధికారభాష కాకుండా అడ్డు నిలుస్తున్నారు. నిజంచెబితే స్థూలంగానే ఉంటుంది సుమంది. శుద్ధ ఖద్దరుధారులై భాషా రాష్ట్రాలకు ఆందోళనచేసిన మన మంత్రులయినా తెలుగులో ఫైళ్ళు వాసే అలవాటు పెట్టుకోరాదూ? అప్పుడు నిబ్బందిలో తెలుగుతత్వం ప్రబలే అవకాశముంటుందిగా! ఫైళ్ళమీద తెలుగులో రాతి వ్రాతవ్రాసేదుకు తెలుగు టైపు రైటర్లు లేకపోవడం ఒక అడ్డుముంటే? పోనీ తెనుగు టైపోలు అభివృద్ధి కేమన్నాకృషిజరుగుతున్నదా? తెలుగు ఫైళ్లు ఆర్డర్లు టైపింగ్‌దశలో తర్జుమా చెయించవచ్చుగా! అలా నడుగుదు తర్జుమా చార్లయినా యీ గడ్డుకాలంలో ప్రతుకుతారుగా! పనో శాంక్లిష్టపేపర్స్, అటూ తెలుగును అధికార భాషగా అమలుపరిచే ధోరణిలోనే మనవాళ్ళు లేరేమో అనిపిస్తుంది. కాకపోతే మద్రాసులో పిలైనది, ఇక్కడెందుకు పిలుకాదు ఇంగ్లీష్ పామెకలేదూ- ఫ్లైర్ దేరీక్ ఎవిల్, దేరీక్ ఎవిల్;

పోనీ నిబ్బందివ్యవహారంచూడండి. మన ప్రభుత్వం ఎన్నిపార్లు స్కేళ్ళు లైజ్ చేసినా మద్రాసు ప్రభుత్వపు స్కేళ్లనుచూసి మోజుపడుతుంటారు. అ॥ బెటకల్ గానేకాదు, అనేక విషయాలలో అంధ్రప్రదేశ్ అన్ని రాష్ట్రాలకన్న ముందుంది అని ప్రకటనలు చేసుకోడం తప్పితే మద్రాసు రాష్ట్ర నిబ్బందికున్న సంతృప్తిని మన రాష్ట్ర నిబ్బందికి మనం చేకూర్చలేక పోతున్నాంకదా!

ఇరోసంగతి చూశారా; మన రాష్ట్రం యావత్తుదేశానికి ధాన్యాగారంకదా, కిలకుల టన్నులధాన్యం మిగులు ఉందికదా, పొరుగురాష్ట్రాలవారు మనదగ్గరే ధాన్యం కొనుక్కొంటారుకదా! మన అపార ధాన్యాల ధరలకన్న పొరుగురాష్ట్రాలలో ధరలు తక్కువ. మనపోటళ్ళల్లో ఏ తిరిగి తిండికిలాలన్నా రూపాయి పెట్టి కొనాల్సింపే, కుళ్ళాకు రాష్ట్రీయులు చింతకు పోవడమేగాని పరిశీలనమైన సమస్యయి దృష్టితో ప్లానింగ్ లేకపోతే మన అధ్యనిస్ట్రేషన్ అంటే కేంద్రానికి లోబడవడం ఏమయినా ఉందా? మనతెలుగువాళ్ళకి "నాచిన్ని బొజ్జకు శ్రీరామరక్ష" తత్వం తప్ప ఇంకేమీలేదా? కాకపోతే రాజకీయ బలాబలాల నిర్మాణంమీద చూపే శ్రద్ధ మన నాయకులు ప్రజాసమస్యల పాధనపట్ల చూపడంలేదా? ఈ యత్న ప్రశ్నలకు జవాబులు అమలు పరచగం (డిగ్నిటి అడ్డం వచ్చి చెప్పకపోయినా ఫర్వాలేదు) ధర్మరాజులున్నారా? ఏమిటో గొంతుతడారుకుపోతున్నది కృష్ణా-గోదావరీ జలాల సమస్యవచ్చి మనకు తెలియకుండానే ఎన్నడయినా మనకువీటికరువుకూడా వస్తుందేమో- యిప్పుడే నాలుగు గ్లాసులనీళ్ళు త్రాగివదుతుంటాను.

("యత్న ప్రశ్నలు" అను అంశం మీద బాలాజీ క్లబ్ వేసవిరాత్రి తరగతులలో మా బాబమ్మ కావించిన ఇటీవలి ఉపన్యాసం మంది ఉద్ధృతం).

.....

రాష్ట్రనదులలో అదనపునీరు లేదు

టి. టి. కె. సూచనకు

శ్రీ తెన్నేటి జవాబు

హైదరాబాద్, మే 8

అంతరాష్ట్రీయ నదీజలాలపై కేంద్ర ప్రభుత్వమే అజమాయిషీ చేయాలని సూచించిన వ్యక్తి ప్రధాని శ్రీ నెహ్రూకు ప్రీతిపాత్రుడు కావటమే ఈ సూచనకు ఒక ప్రత్యేకత యేర్పడింది. అయితే యిలాంటి పెద్ద వ్యవహారాలలో ప్రధానమంత్రి దృష్టానికి వ్యాయానికి కట్టుబడి పుచూరని నమ్మకం. అని ప్రజాసోషలిస్టు పార్టీ శాసకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం నిన్న యిక్కడ అన్నారు

కేంద్ర ఆర్థికశాఖ మాజీమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి చేసిన ప్రకటనలో దేశంలోని రాష్ట్రాలన్నింటా ప్రతిహించే నదులపై కేంద్రప్రభుత్వమే అధిపత్యం వహిస్తే మద్రాసులాంటి నిటారత రాష్ట్రములకు యిరుగు పొరుగు రాష్ట్రాలకు అదనపు జలాలు సంపరా కావటానికి వీలేర్పడగలదన్న భావంలో పై మాచనచేయటంజరిగింది.

దీనిని దృష్టిలో పెట్టుకొని శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ ముచ్చాసుకు అదనపు జలాలు పరపరా చేసేంత నీరు కృష్ణా గోదావరి నదులలో లేదని ఈ నదుల అదనపు జలాలను పొరుగు రాష్ట్రాలకు తరలించాలన్న వాదానికి ప్రతిపాదనకు అవకాశమే లేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు

నదీజలాల కేటాయింపు గురించి 1951 లో జరిగిన అంతరాష్ట్రీయ సమావేశంలో చేసిన నిర్ణయాలను ఈ సందర్భంలో శ్రీ తెన్నేటి విశ్వనాథం పునస్ఫుటిస

నేటి మార్కెట్ వివరాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమిషన్ ఏజంటు ఫోన్ నెం. 4412

హైదరాబాద్, మే 8 (క్వింటల్ రేగలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలక్కులు బియ్యం	55-00 68-50
గుజ్జలు	59-00 60-00
నెం. 19 నెంబర్లు	52.00 58.00
దొడ్డు బియ్యం	49 50 68-5
గర్కలు	53.00 55.00
జానకరాంలు	66.00 68.50
బంగారు తీగెలు	79-00 81-00
గొట్టెబియ్యం	44.00 48-00
24 నెంబర్లు	65.60 67.00
ఎస్.కె.కె. బియ్యం	64.00 66-00
కొత్తసాంబర్లు	64-00 74-00
పాతసాంబర్లు	79-00 94.00
కుమ్మ బియ్యం	56-00 58-00
పచ్చజొన్నలు	36.00 38.00
చట్టిజొన్నలు	37-00 40.00
తెల్లజొన్నలు	42.00 45.00
పసుపు	150-00 152.00
కందులు పెద్దవి	46.00 49 00
కందులు చిన్నవి	43-00 44 95
మినుములు	69-00 74 50
పెసలు	42-00 45 00
పెసలు	49.00 59-00
ఉలవలు	27-00 30-00
బెల్లం	38-00 52-00
మిరపకాయలు	145-00 238-00
చింతపండు	62-00 90-00
వుల్లిగడ్డ	8.00 18-00
యెల్లిగడ్డ	72-00 80-00
తెల్లనువ్వులు	116-00 122-00
శనుదాలు	62-00 69-25
దనియాలు	60-00 70-00
కుసుమలు	49 50 52.00
ఇలాతివల్కు పెద్దది	102-00 1 4-00
ఇలాతివల్కు సం॥ 18	76-00- 83-00
బన్సి గోధుమలు	58-00 64 00
శర్బతి గోధుమలు	66 00 68-00
పత్తిగింజలు	82 00 87-50
కందిపప్పు పెద్దది	63-00 65-00
కందిపప్పు చిన్నది.	57-00 58-50
పెసరపప్పు	53.00 56-00
మినుపపప్పు	97-00 99.00
పెసరపప్పు	72-00 78-00
పల్కుమాపె 10 కిలో	19- 0 19-06
కల్నిపిండి	24-75 25-00

హైదరాబాద్ పిలుపు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ని

సంప్రదించండి:

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, మతిభ్రమ, హిస్టీరియా, మధుమేహము, లుకోడర్మా, లోదకాళ్ళు, భగందరవ్యాధి, ఉబ్బసము, మూలవ్యాధి, సినస్ మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు-

హైదరాబాదు నందు ప్రతి నెల 11 తేది.

ఉ॥ 10 నుండి సా॥ 6-00 వరకు.

షాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. (ఫోన్: 8940)

పై సమయముల గమనించి వారి బలహీనతలు పొందండి.

నిర్ణీతకాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA Pharmacy, Jullundur City (India)

హైదరాబాదు-ఎ

405.4 మీ (740 కిలోసై)

మే 10 గురువారం

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని (విజయవాడ నుండి రిలే), 6-55 వార్తా క్రమ వివరణ, 7-0 తెలుగు వార్తలు, 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే), 7-30 విజయవాడ వార్తలు. 8-00 ఆం॥ వార్తలు, 8-15 హిం॥ వార్తలు, 8-30 సంగీతపరిచయ కార్యక్రమము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీల కార్యక్రమం (ఉర్దూ), 1-30 రేడియో కళాశాల (విజయవాడనుండి రిలే), 1-50 తెలుగు వార్తలు, 2-00 హైదరాబాద్ వి వార్తలు, 2-10 ఉ॥ వార్తలు, 2 20 హైదరాబాద్ వి వార్తలు, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తాకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కదంబ కార్యక్రమం 7-00 తెలుగు వార్తలు, 7.15 మరాఠీ పోతలకు. 7-30 ఆదర్శనగరము: ఆదర్శ పురపాలక సత్యుడు ప్రసంగము వీణ సంగీతం. 7-40 విరామ సంగీతము. 7-45 రాగం, తానం పల్లవి (మద్రాసు నుండి రిలే) 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 విరామ సంగీతము. 8 45 భ్యాయం హుస్సేన్: సారంగి. 9 00 ఆం॥ వార్తలు. 9-15 ఉ॥ వార్తలు. 9-30

బెల్లం	38-00 52-00
మిరపకాయలు	145-00 238-00
చింతపండు	62-00 90-00
వుల్లిగడ్డ	8-00 18-00
యెల్లిగడ్డ	72-00 80-00
తెల్లనువ్వులు	116-00 122-00
శనుదాలు	62-00 69-25
దనియాలు	60-00 70-00
కుసుమలు	49 50 52.00
ఇలాతివల్కు పెద్దది	102-00 1 4-00
ఇలాతివల్కు సం॥ 18	76-00- 83-00
బన్సి గోధుమలు	58-00 64 00
శర్బతి గోధుమలు	66 00 68-00
పత్తిగింజలు	82 00 87-50
కందిపప్పు పెద్దది	63-00 65-00
కందిపప్పు చిన్నది.	57-00 58-50
పెసరపప్పు	53.00 56-00
మినుపపప్పు	97-00 99.00
పెసరపప్పు	72-00 78-00
పల్కుమాపె 10 కిలో	19- 0 19-06
కల్నిపిండి	24-75 25-00

వెండి, బంగారు ధరలు

సముచ్చాల రాఘవులుగారి చంద్రయ్య ఫోన్ నెం. 4890

హైదరాబాదు, మే 8

బంగారం 10 గ్రాం	122-75
అలోక్ చిప్ ,,	129-00
పవరను	97-00
వెండి (100)	227-00
వెండి చిల్లర	2-30

దివాన్‌దేవిడిపద్ద 13-5-62 ఆదివారం ఉ॥ 10 గం.

గొప్ప వేలం

పెద్ద మొత్తములోగల రంగూన్ టేక్‌వుడ్ దూలములు, వాసములు, తలుపులు కిటికీలు. ఇనుపకమ్ములు. గడ్డర్లు. పెద్ద మొత్తములో గల 2½", 1½" సైజు గ్లావనైజ్డు గడ్డర్లు. తెల్లటి సైన్ కరుగేటెడ్ జింక్ షీట్స్ మరియు అనేక రకముల నిర్మాణపువస్తువులు ఫర్నీచర్, క్రాకరీ డ్యూరీలు, సైకిల్స్, పంకాలు, అలంకరణ వస్తువులు.

12-5-62 శనివారం ఉ॥ 10 గం. తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్



6వ సంయుక్త వారం!

బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్:

భీష్మ

(తెలుగు)

అశోక్- హైదరాబాద్

ఆటలు: 2-30, 6-0, 9-30.

మనోహర్-సికింద్రాబాద్ మార్కండేయ- వరంగల్

ఆటలు: 6-00 మరియు 9-30 —పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

"సమితి పాలన క్రింద పశ్చిమ ఇరియన్"

అప్పుడే పపువనుల జీవనస్థాయి పెరుగుతుందని ఫ్రెడరిక్ గ్విర్మా సూచన

న్యూయార్క్, మే 8

పశ్చిమ ఇరియన్‌ను ఐక్యరాజ్య సమితి పరిపాలన క్రింద నుంచినచో పపువనులు ప్రస్తుత రాతియుగపు స్థాయి నుండి 20 వ శతాబ్దపు స్థాయి నందుకోగలరను ఆశవుందని యీమధ్య పశ్చిమ ఇరియన్‌ను దర్శించిన ఎమ్. ఫ్రెడరిక్ గ్విర్మా తెలిపారు.

పశ్చిమ ఇరియన్‌ను సమితి చేతిలో నుంచుటవల్ల పపువా ప్రజలకు కొంత వరకు భద్రత కలుగుతుందని ఆయన చెప్పారు. తమ జీవన స్థాయి పెరిగిన తరువాత రాజకీయ ఆర్థిక రంగాలలో యెంతవరకు అభివృద్ధి చెందాలో గ్రహించి యేమిచేయవలసింది వారే నిర్ణయించుకోవచ్చని గ్విర్మా అన్నారు.

నెదర్లాండ్సు ప్రభుత్వ ఆహ్వానంపై ఎనుగ బోల్టకు చెందిన ఎమ్. ఫ్రెడరిక్ గ్విర్మా డచ్‌లోమీకి చెందిన ఎమ్. మాక్సిస్ లిమోపోల్డుతోల్నర్ తోపాటు పశ్చిమ ఇరియన్‌ను సందర్శించారు.

సముద్రతీర ప్రాంతములకు దూరమునున్న పశ్చిమ ఇరియన్ ప్రజలు దాదాపు 3000 సంవత్సరాల నుండి గుడిసెలలో నివసిస్తూ రాతిగొడ్డండ్లనే వాడుతున్నారని వారిపై యితర ప్రపంచ ప్రభావం యేమాత్రం పడలేదని, అందువల్ల వారు యితర దేశాల ప్రభుత్వాల క్రింద యున్నట్లు భావించుటకు వీలు లేదని వారు తమ స్వంత సంప్రదాయాలను కలిగి యున్నారని గ్విర్మా చెప్పారు.

ఒక వలసరాజ్యం పట్ల ప్రచారం యెందుకు చేయుచున్నారని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు వలసరాజ్యాలన్నీ రద్దు కావాలనుటే తన అభిమతమని, ఈ రోజుల్లో యుద్ధంవల్ల వివాద పరిష్కారం కాదని, స్నేహపూర్వక సంప్రదింపులద్వారా వివాద పరిష్కారము కావాలను సిద్ధాంతంపైనే పశ్చిమ ఇరియన్ వివాద పరిష్కారానికి తాను యత్నించుట జరుగుచున్నదని ఆయన అన్నాడు.

ఢిల్లీనుండి రిలే, 10-15 ఫయాజ్ ఖాన్: శాస్త్రీయ సంగీత్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60 12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎవరె 7-45 ప్రసార సమాప్తి.

49 02మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎవరె. 8-45 ప్రసార సమాప్తి.

42 02 మీ (7140 కిలోసై)

మ॥ 12 30 హైదరాబాదు ఎవరె 1.00 ఎస్. రాజపణ్ముఖం, 1-30 హైదరాబాదు ఎవరె, 2-00 ఎస్. రాజపణ్ముఖం, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎవరె. 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7.30 హైదరాబాదు ఎవరె, 9 00 ఆం॥ వార్తలు. 9-15 లలిత సంగీత్ వి బి. కనకదుర్గ. 9.30 హైదరాబాద్ ఎవరె. 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం. 6.35 భక్తి రంజని, 6-55 ప్రసార తరంగిణి 7-00 తెలుగు వార్తలు, 7-15 సంగీత శిక్షణ 7-30 తెలుగు: వేణువు, 8-00 ఆం॥ వార్తలు, 8-15 హిం॥ వార్తలు, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 కన్నడ: వేణువు, 1-30 రేడియో కళాశాల విశ్వవిద్యాలయాలకు శాస్త్రవిజ్ఞాన శిక్షణ. చర్చ, 1-50 తెలుగు వార్తలు, 2-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రసంగము, 7.45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి రిలే) 8.30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీనుండి రిలే), 8-40 లలిత సంగీతము, 9-00 ఆం॥ వార్తలు, 9-15 ఫిల్మ్ సంగీతము. 9-30 ఢిల్లీ నుండి రిలే. 10-15 సంగీత రూపకములనుండి పాటలు. 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కులతత్వం ప్రజల్ని రూపు మాపకుండా జాగ్రత్త పడాలి

బిహార్ రాష్ట్రానికి డా॥ జాకీర్ హుస్సేన్ వీడ్కోలు హెచ్చరిక

పాట్నా, మే 8

"కుల తత్వాల్ని అధిగమించకపోతే బిహార్ భవిష్యత్తు ఉజ్జ్వలముగా ఉండదు. కులతత్వాన్ని బిహార్ ప్రజలు రూపుమాపకపోతే బిహార్ ప్రజల్నే కులతత్వం రూపుమాపగలదు" అని ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన డా॥ జాకీర్ హుస్సేన్ నిన్న హెచ్చరించారు.

బిహార్ గవర్నరుగా వైదొలగుతున్న డా॥ జాకీర్ హుస్సేన్ గౌరవార్థం నిన్న సాయంత్రం బిహార్ ముఖ్యమంత్రి పండిత బినోదానందఝా విందుచేశారు. కులతత్వం సాంఘిక రంగంవరకే పరిమితమైయుండేయిప్పటివరకు రాజకీయాల్లో అది ప్రధాన భూమిక నిర్వహించడంవల్ల ఎర్పడే అంత ప్రమాదం ఉండకపోవచ్చునని డా॥ హుస్సేన్ అన్నారు ప్రజలలోని అన్ని వర్గాలవారూ, రాజకీయవేత్తలు, సాంఘిక కార్యకర్తలు, విద్యావేత్తలూ అంతా కలిసి నిజాయితీతో బిహార్‌లో కుల రాజకీయాల్ని తొలగించకపోతే బిహార్ నాశనంకాగలదని డా॥ జాకీర్ హుస్సేన్ తిరిగి హెచ్చరించారు.

బిహార్‌లో దేశం యావత్తులోని మూడోవంతు ఖనిజ సంపత్తి ఉంది. ప్రజలు కులతత్వాన్ని వర్జించి సరైన బంధాలో పడితే గొప్ప భవిష్యత్తు ఉంటుంది. ఘనమైన గత చరిత్రగల బిహార్ విస్మృతచరిత్ర కలది కాకుండా ఉండాలంటే ప్రజలు నిజాయితీతో నిశ్చితంగా అభివృద్ధి సాగించాలి అని ఆయన తెలిపారు.

కేవలం పాఠశాలలు, కాలేజీల సంఖ్య పెంచినంత మాత్రాన సరైన విద్య లభించదు. ప్రజల్ని ప్రగతి మార్గం పట్టించడానికి సరైన టీచర్లు, సరైన విద్యా అవసరం. టీచర్లు ఒక ఉద్యమ స్ఫూర్తితో పనిచేసేట్లు ప్రోత్సహించి వారి పట్ల ప్రవర్తించాలని డా॥ జాకీర్ హుస్సేన్ అన్నారు.

తెలంగాణా తూర్పు ఉపాధ్యాయ నియోజక వర్గం

శ్రీ పి. నరసింగరావు అభ్యర్థిత్వానికి ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర కౌన్సిల్ ఏకగ్రీవ నిర్ణయం

హైదరాబాద్, మే 8

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వాసుదేవ్ రావు అంజాల్లి ఈ దిగువ పత్రికా ప్రకటన గావించుచున్నారు:

"రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర కౌన్సిల్ మే 6 వ తేదీనాడు హైదరాబాదులో సమావేశమై తూర్పు తెలంగాణా తూర్పు ఉపాధ్యాయ నియోజకవర్గము నుండి రాబోవు ఉపఎన్నికలలో పోటీ చేయడానికి మాజీ ఎం.ఎల్.ఎ. శ్రీ పి. నర్సింగరావును ఉపాధ్యాయ సంఘ అభ్యర్థిగా ఏకగ్రీవముగానిర్ణయించినది. ఈ నిర్ణయమును కొన్ని జిల్లా (జిల్లా) శాఖలు వ్యతిరేకించినవని ఒక పత్రికా శాఖ కట్టుబడి తానుండజాలనట్టు ప్రకటించినదని, కొన్ని పత్రికలలో తెలుపబడిన ప్రకటనలు ఆశ్చర్యము కలుగజేసినవి. ఈ ప్రకటనలోని అంశములు సత్యదూరములే కాక దురుద్దేశపూరితములైనవి. పోటీ చేయుదానికై సిద్ధపడిన అభ్యర్థులందరి దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి సమీపదేశమందు దీర్ఘముగా ఆలోచించిన పిదపనే శ్రీ పి. నర్సింగరావు పేరును కార్యవర్గము రాష్ట్ర కౌన్సిల్‌కు సిఫారసు చేసినది. కౌన్సిల్ కార్యవర్గపు సిఫారసును ఏకగ్రీవముగ ఆమోదించినది. శ్రీ పి. నర్సింగరావు రాష్ట్ర కౌన్సిల్ నిర్ణయానుసరము ఎన్నికైన పిదప శాసన మండలి లోపలను, వెలుపలను ఉపాధ్యాయ సంఘాలకు కట్టుబడి వ్యవహరించునట్లు కౌన్సిల్ సభలో మాట్లాడుతూ ప్రకటించిరి. సంఘము పెట్టిన నరతులనన్నింటినికూడ ఆయన ఆమోదిస్తూ, రాష్ట్ర కౌన్సిల్ సమక్షములోనే సంతకము చేశారు. కావున సంఘ నిర్ణయానికి వ్యతిరేకముగా మరేమైన జరుగుతుందని అనుకోవటము కేవలము భ్రమ కాగలదు.

రాజస్థాన్ డిప్యూటీ స్పీకర్

జైపూర్, మే 8

మసూదాకు చెందిన నారాయణ సింగ్ నిన్న రాజస్థాన్ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైనారు.

అనంతరెడ్డి హత్య పరిస్థితుల నివేదిక

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి సమర్పణ

హైదరాబాదు, మే 8

నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టులు గత నెల జరిపిన హింసాచారాల దృష్ట్యా కాంగ్రెసు సంస్థపట్ల ఆ జిల్లాలో కార్యకర్తలవిశ్వాసాన్ని పెంపొందింపచేయుటకై రాష్ట్ర కాంగ్రెసు సంస్థ నల్లగొండజిల్లా కాంగ్రెసు సంఘాన్ని పటిష్టం చేయుట మవసరమని రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకట్రావు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యకు అందచేసిన నివేదికలో పేర్కొన్నారు.

గత నెల 22 న నల్లగొండ జిల్లా పరద గ్రామంలో కాంగ్రెసు కార్యకర్త శ్రీ ఆనంతరెడ్డిని హత్యచేయటం జరిగింది ఈ హత్యకుగల వాస్తవిక పరిస్థితులను పరిశీలించుటకై రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకట్రావు, నల్లగొండ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. రామకృష్ణారెడ్డి మొదలైన వారితో కలసి పరద గ్రామాన్ని సందర్శించి హత్య జరగటానికిగల కారణాలను విచారించి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి అందచేసిన నివేదికలో పై విధముగా సూచించారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో బహిరంగంగా పాల్గొంటున్న కమ్యూనిస్టులు తమ రాజకీయ ప్రత్యర్థులను తొలగించుకొనుటకు బౌద్ధ్యపద్ధతులను అనుసరిస్తున్నారని గ్రామస్తులు తమకు అందచేసిన సమాచారం వల్ల తెల్సిందని శ్రీ వెంకట్రావు నివేదికలో తెలియచేశారు.

ప్రజాస్వామ్య విధానంపట్ల కమ్యూనిస్టు పార్టీకి యెంత అభిగౌరవము విశ్వాసము వున్నది గ్రామస్తులు అందచేసిన యీ స్వల్పభోగట్టా చాలునన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తము చేశారు.

రాష్ట్ర అసెంబ్లీ కాంగ్రెసు నాయకులు శ్రీ నీలం సంజీవరెడ్డి పాల్గొనుటకు అనువైన రోజున గాంధీ భవన్‌లో నల్లగొండజిల్లా నాయకుల సమావేశ మేర్పాటు చేయవలసిందని దానివల్ల ఒకరి అభిప్రాయాలొకరు తెలుపుకొనుటకు వీలుంటుందని శ్రీ వెంకట్రావు తమ నివేదికలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి సూచించారు.

సమితి నైరుతి ఆఫ్రికా కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు

దక్షిణాఫ్రికా పర్యటన కంగీకరించారని డా॥ వర్‌వోర్డు ప్రకటన

విక్టోరియా, మే 8

ఐక్యరాజ్య సమితి నైరుతి ఆఫ్రికా కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు దక్షిణాఫ్రికాను దర్శించుటకు తాము పంపిన ఆహ్వానాల నంగీకరించారని దక్షిణాఫ్రికా ప్రధాని డా॥ హెన్‌డ్రిక్ వర్‌వోర్డు గతరాత్రి ప్రకటించారు.

సమితి ధర్మపాలనక్రిందికి నైరుతి ఆఫ్రికాను తేవాలని చేయబడిన ప్రయత్నాన్ని దక్షిణాఫ్రికా ప్రతిఘటించింది. ప్రస్తుతం దక్షిణాఫ్రికాయే దానిపైయాజమాన్యం కలిగియున్నది.

అధ్యక్షుడు ట్రినిడాడ్ టొబాగోకు చెందిన ఉపాధ్యక్షుడు డా॥ సల్వాడర్ మార్టినెడ్‌డిఅల్వా. దక్షిణాఫ్రికా విదేశీ వ్యవహారాల మంత్రి ఎరిక్ లా, డా॥ వర్‌వోర్డ్ మధ్య ప్రథమరోజు సమావేశానంతరం పైప్రకటన జరిగింది. కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు యేది చూడాలన్నా, యెవరిని కలుసుకోవాలన్నా అన్ని సౌకర్యాలూ సమకూర్చబడునని డా॥ వర్‌వోర్డు చెప్పారు గత సంవత్సరం డా॥ వర్‌వోర్డు యెవరినీ అనుమతించలేదు.

డా॥ వర్‌వోర్డు కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులతో పర్యటించరట. "విదేశీయాంగ వ్యవహారాల మంత్రి పర్యటించేటట్టు నమ్మకంలేదు. పర్యటనకై యేర్పాట్లు జరుగుచున్నవి. అని డా॥ వర్‌వోర్డు తెలిపారు. ...—

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిత్వం

కోరితే స్వీకరిస్తానని డా॥ కట్జూ

భోపాల్, మే 8

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభా పార్టీకి తన వాయకత్వాన్నే కోరితే యితే తాను తప్పక రాగలనని మాజీ ముఖ్యమంత్రి డా॥ కైలాసనాథ్ కట్జూ నిన్న అన్నారు.

సర్సింగ్‌గడ్ నియోజకవర్గంనుండి ఉపఎన్నికలో డా॥ కట్జూ గెలిచినన్న విషయం పాఠకులకు తెలిసినదే. తాను రాష్ట్రపతి ఎన్నికలో ఓటు వేయడానికి భోపాల్ వచ్చానన్నారు.

నిన్న డా॥ కట్జూ సర్సింగ్‌గడ్ వెళ్ళారు. అక్కడ ఆయనకు ఘన స్వాగతం ఇవ్వబడింది. —...

బిహార్‌కు రాష్ట్ర కలశ బహూకృతి

న్యూఢిల్లీ, మే 8

దేశంలో అధికాహారోత్పత్తి సాధించిన రాష్ట్రంగా బిహార్‌కు "రాష్ట్ర కలశం" మే 9 న రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ బహూకరిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ యూ రాష్ట్రపతి భవన్ మొగల్ గార్డెన్స్‌లో జరిగే ఈ ఉత్సవానికి హాజరై బహుమతి స్వీకరిస్తారు.

1958-59 రాబి పంటకు అత్యధిక ఉత్పత్తిని బిహార్ సాధించినందుకు యీ రాష్ట్రకలశ బహుమానం ఇవ్వబడుతున్నది.

బిహార్ రైతులు కొందరు కూడా ఈ ఉత్సవానికి హాజరు కాగలరు.

(పై చిత్రం) కరీంనగర్ ఉర్దూ మహోత్సవలో ప్రసంగిస్తున్న జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ విజయరంగారావు మిగిలినవారు - ఎడమను-కుడికి- శ్రీనివాస్ లాహోటి, హబీబుర్ రహమాన్, డా॥ గాజబహద్దర్ గౌడ్, ఫజ్లుర్ రహమాన్, రాయి నరహరి రాజ్‌సభ్య, మద్దూరు మొహియద్దీన్ (దిగువ చిత్రం) కరీంనగర్ ఉర్దూ మహోత్సవలో "పాలేఖ్యా" వి. దబ్బు. డి. మంత్రి నవాబ్ మీరహ్మదలీఖాన్ అధ్యక్షతన జరుపబడింది. చిత్రంలో - ఎడమ నుండి కుడికి - విజయరంగారావు. రాజా వెంకట ముత్యంరావు కరీంనగర్ - ఆదిలాబాద్ ఎస్ పి లు సభికులు మంత్రి మీరహ్మదలీఖాన్, హబీబుర్‌రహమాన్, కలెక్టర్ మూర్తి జాఫరీ.



కాంగ్రెసు నుండి శ్రీరత్నాకరరావు బహిష్కరణ

హైదరాబాద్, మే 8

ఇటీవలి ఎన్నికల్లో తిరుగుబాటు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జి. పీతాంబరరావుకు ఎన్నికల ఏజంటుగా పనిచేసిన కాంగ్రెసువాది శ్రీ టి. రత్నాకరరావు (అడ్వొకేట్, లక్సెట్టిపేట)కు ఆరు సంవత్సరాలపాటు కాంగ్రెసు నుండి బహిష్కరిస్తూనిర్ణయించబడింది.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ సెనేటుకు కాంగ్రెసు అభ్యర్థులు

హైదరాబాద్ మే 8

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ సెనేటు ఆరుస్థానాలలో నాలుగుస్థానాలకు పోటీచేయ దానికి కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ శ్రీయుతులు నరసింహారెడ్డి చెంచురామానాయుడు అయ్యవారెడ్డి శ్రీమతి రుక్మిణమ్మల నామినేట్ చేయ నిర్ణయించింది.

కావలెను

డిస్ట్రిక్టు ఇన్‌ఫర్‌మేషన్ ఆర్గనైజర్ కార్యాలయ పదవికి 12-5-62 తేదీకి యీ కార్యాలయమునకు అందునట్లు దరఖాస్తులు కోరబడుచున్నవి.

అభ్యర్థి మెట్రిక్యులేషన్ స్థాయిలో సాంఘిక సేవలో కనీసము 2 సంవత్సరముల అనుభవముపొంది, తెలుగు భాషకుతోడు హిందీ, ఇంగ్లీషు భాషలలో కూడా మంచి అనుభవము కలిగియుండవలెను. వయస్సు 25 మరియు 40 సంవత్సరముల మధ్య వుండవలెను. మొత్తం వేతనము నెలకు రు. 100/- వుండును.

(సం) కార్యదర్శి
భారత్ సేవక్ సమాజ్
పాత ఎమ్.ఎల్.ఎ క్వార్టర్స్
హైదర్‌గూడ, హైదరాబాద్-దక్కన్.

టెండర్ నోటీసు

దిగువ నుదాహరించిన పనులకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజనులో రిజిష్టరయిన కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు స్వరూపం	కంట్రాక్టు మొత్తం	సికింద్రాబాద్ డివిజన్ మున్సిపల్ లైబ్రరీలో చెల్లించవలసిన నగదు డిపాజిట్ పైకం	టెండర్ డాక్యుమెంట్ ఖరీదు	పని పూర్తి చేయవలసిన గడువు	టెండర్ డాక్యుమెంట్ కొనుటకుదరఖాస్తు తీసుకొనే తేది.	టెండర్ డాక్యుమెంట్లు యిచ్చే తేది.
1	2	3	4	5	6	7	8	9
1.	కవాడిగూడ వద్ద సీవేజ్ డిస్పోజల్ ప్లాంట్ కాంపౌండులో కంకరరోడ్ వేయుట.	k-2	8070-00	77-00	6-00	ఒక నెల	10-5-1962	16-5-1962
2.	శంకర్ వీధిలో ఆర్. సి. సి. గ్యాంగ్ బాట.	k-2	8400-00	85-00	6-00	,,	,,	,,
3.	భూలోక్‌పూర్‌లో మధ్య తరగతి ఆదాయవర్గపు ఇండ్లలో సీవర్	k-2	21800-00	580-00	6-50	4 నెలలు	,,	,,
4.	సీతాఫల్‌మండి గాంపౌండ్‌కి వెం. 110లోగల జమలాపురం కేశవరావు మెమోరియల్ కో-ఆపరేటివ్ సొసైటీలో సర్‌ఫేస్ డ్రెయిన్లు.	k-2	18560-00	940-00	6-50	8 నెలలు	,,	,,

నోటు: (1) టెండర్లు అడిషనల్ కమిషనర్ తరపున అడిషనల్ సిటీ ఇంజనీర్ చే 18-5-62 మధ్యాహ్నం 1-0 గం॥ వరకు అంగీకరించి అదేరోజు సా॥ 2-0 గం॥ తెరువబడును.

(2) టెండ్రూలు రేట్లతో టెండర్ ఫారములను ఈ కార్యాలయమునుండి 18-5-1962న సా॥ 2 నుండి 4 గం॥ మధ్యన 6వ జోనంలో చూపిన పైకం చెల్లించి పొందవచ్చును. ఏ పరిస్థితులలోను యీ పైకం వాపసు యివ్వబడదు. యీ పైకమును సికింద్రాబాద్ డివిజన్ మున్సిపల్ లైబ్రరీలో నగదులో చెల్లించవలెను.

(3) ఇంతవరకు అందజేయని యెడల ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్‌ను టెండరుతోటు జతపరుచవలెను.

(4) ఈ పనిని మద్రాసు డిటెయిల్డు స్టాండర్డు స్పెసిఫికేషన్ ప్రకారం నిర్వహించవలెను.

అడిషనల్ సిటీ ఇంజనీర్
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
సికింద్రాబాద్ డివిజన్

సమితి ఛార్టరు సవరణ, భద్రతా సంఘ పునర్వ్యవస్థీకరణ

యునో సమర్థవంతంగా - శాంతి సాధకంగా పనిచేయడానికి ఉధాంట్ సూచనలు

స్టాక్‌హోం, మే 8

ప్రపంచ వివాదాలలో రాజీ ప్రతిపాదనల వ్యవస్థగా ఐక్యరాజ్యసమితి సమర్థవంతంగా పనిచేయాలంటే సమితి నియమావళి పునఃపరిశీలించబడాలనీ భద్రతాసంఘం పునర్వ్యవస్థీకరించబడాలనీ సమితి ఉన్నతకార్యదర్శి ఉధాంట్ అభిప్రాయం వెల్లడించారు.

ఐక్యరాజ్యసమితి శాంతిభద్రతల్ని పరిరక్షిస్తూ వివాదాల్ని నిరోధించడానికి సమర్థవంతముగా పని చేయాలంటే సమితిసభ్యదేశాలు తమహక్కులను కొన్నింటిని సమితిపరంచేయాలని ఉధాంట్ అన్నాడు.

ఐక్యరాజ్యసమితిలో 18 వేలమంది పనిచేస్తుంటే రాజకీయ వ్యవహారాల్ని నిర్వహించే 15 వందలమంది మాత్రమే పర్యవేక్షించడానికి తెలుసు. సమితి మానవతా సంస్థ అయినందువల్ల సభ్యరాజ్యాలు బలముగా ఉండాలంటే సమితి బలముగా ఉండాలి అని ఉధాంట్ అన్నాడు.

వీటిలో అధికారాన్నిగురించి ఉధాంటు ఏమీ చెప్పలేదు. ఇది ప్రధాన విషయమని దీనిపై వ్యక్తిగతాభిప్రాయ మేమీ వెల్లడించజాలనని ఉధాంట్ అన్నాడు.

ఉధాంట్ ప్రథమ పర్యటనగా స్వీడన్ వచ్చారు మాజీ ఉన్నత కార్యదర్శి హామర్ షెల్డుకు శ్రద్ధాంజలినర్పించడానికే శాక సమితిలో స్వీడన్ నిర్వహిస్తున్న గురుతరపాత్రను తానీ సందర్భంగా అభినందిస్తున్నానని ఉధాంట్ అన్నాడు.

తూర్పు పాకిస్థాన్‌కు కొత్త గవర్నర్

అజంఖాన్ రాజీనామా

రావల్పిండి, మే 8

తూర్పు పాకిస్థాన్ గవర్నర్ లెఫ్టినెంటు జనరల్ అజంఖాన్ రాజీనామాను పాక్ అధ్యక్షుడు అయ్యూబ్ ఖాన్ ఆమోదించాడు- మే 11 నుండి యీ రాజీనామా అమల్లోకి వస్తుంది- అజంఖాన్ రాజీనామా కారణాలు గాని, ఆయన రాజీనామా ఎప్పుడు చేసిందిగాని వెల్లడించబడలేదు.

పాకిస్థాన్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు గులాంఫరూకీ అజంఖాన్ స్థానే తూర్పుపాకిస్థాన్ గవర్నరుగా నియమింపబడ్డాడు-

ఖాక్సార్ల అరెస్టు

ప్రస్తుతము వ్యవహరణలో లేని ఖాక్సార్ ఉద్యమానికి చెందిన 7 గురు వ్యక్తులు రావల్పిండిలో అరెస్టుచేయబడ్డారు. ఉద్యమనాయకుడు అల్లామా మష్రాకి తదితరులు కొందరు నిన్న లాహోర్ లో అరెస్టు చేయబడ్డారు. వీరు హింసాపూర్వకమైన కుట్రకు పాల్పడుతున్నట్లు ఆరోపించబడింది.

అజయ ఘోష్ స్మారక భవనం

త్రివేండ్రమ్, మే 8

కమ్యూనిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కీర్తిశేషుడు అజయ్ ఘోష్ స్మారకార్థము నాలుగుఅంతస్థుల భవనము ఢిల్లీలో పార్టీ ఆఫీసుకయి నిర్మింపబడుతుందని దీనిలో ఒకహాలు లైబ్రరి, పార్టీపాఠశాల ఉంటుందని ఈ భవన నిర్మాణానికై రు. 6లక్షలు ఖర్చుచేయబడుతుందని కమ్యూనిస్టు పార్టీప్రధానకార్యదర్శి నంబూద్రిపాద్ తెలిపారు.

కేరళ శాసనసభలో ఇక తాము ప్రతిపక్షనాయకునిగా ఉండమని కేవలము శాసన సభ్యునిగా మాత్రమే వ్యవహరించగలనని కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్ తెలిపారు.

భూటాన్ ప్రణాళికకు భారత సహాయం

రు. 17.48 కోట్ల ఖర్చు భరించబడుతుందని శ్రీమతి మీనన్

న్యూఢిల్లీ, మే 8

ప్లానింగ్ కమిషన్ భారతీయ నిపుణుల బృందాన్ని పంపి సిద్ధము చేయించిన భూటాన్ పంచవర్ష ప్రణాళిక వ్యయాన్ని పూర్తిగా భారతదేశమే భరించగలదని విదేశాంగవ్యవహారాల స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ నిన్న లోకసభలో తెలిపింది- భూటాన్ పంచవర్షప్రణాళికవ్యయం రు.17.48కోట్లు భక్తదర్శన వేసిన ప్రశ్నకు ప్రాతమూలకముగా సమాధానమిస్తూ వ్యవసాయము, పశుపోషణ, అడవుల అభివృద్ధి, భూసార పరిరక్షణ, చిన్న తరహా పరిశ్రమలు, విద్య, రాకపోకల సంబంధాలు, ఆరోగ్యము విషయాలలో భూటాన్‌కు భారతప్రభుత్వము సహాయాన్ని ఇవ్వగలదని శ్రీమతి మీనన్ తెలిపారు.

ఇప్పటివరకు భూటాన్‌కు వివిధ సహాయకార్యక్రమాలద్వారా భారత ప్రభుత్వము రు 187 లక్షలు ఇచ్చింది- ఆర్థికముగా భూటాన్ స్వయంసమృద్ధమయ్యేవరకు భారతదేశ సహాయం కొనసాగుతూనే ఉంటుంది.

పాత హైదరాబాద్‌లో రు. 15వేల నగల చోరి

హైదరాబాదు, మే 8

హైదరాబాద్ శివార్లలోని ఈద్ బజారు ప్రాంతమందు నివసిస్తున్న శ్రీ క్వయ్యముద్దిన్ మొహసిన్ అనే ప్రభుత్వోద్యోగి యింటిలో మొన్నరాత్రి దొంగలుపడి సుమారు రు.15వేలవిలువగల వెండి బంగారువస్తువులు దోచుకున్నట్లు పోలీసులకు అందిన ఫిర్యాదు వలన తెలుస్తున్నది. దొంగలపాలయిన ఈసొత్తు శ్రీ మొహసిన్ పిత్రార్జితమని దానిలో ఆయన సోదరునివాటా కూడా చేరిఉన్నదని చెప్పబడుతున్నది

దొంగలు మొహసిన్ ఇంటి వెనుక భాగంగుండా లోపలికి ప్రవేశించి కర్రడ్రాయరులో ఉంచిన 4 నగల పెట్టెలను తస్కరించి ఆఇంటి వెనుక భాగం సమీపంలోనే వాటిని వగులగొట్టి వస్తువులను తీసుకొని పెట్టెలను గాలికివదలి వేసివెళ్లారని పోలీసులకుఅందిన సమాచారం వలన తెలుస్తున్నది.

పోలీసు డిప్యూటీ కమిషనర్ (నేరశాఖ) శ్రీ ఆర్. కె. మునుస్వామి, పోలీసు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ ఆర్. వి. సుబ్బారావు, పోలీసు అసిస్టెంట్ కమిషనర్ (శాంతి భద్రతలు) శ్రీ పద్మారెడ్డి (చార్మినార్) నిన్న ఉదయం దొంగతనంజరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు.

నగర పోలీసు అధికారులు ఈచోరీ కేసు గురించి దర్యాప్తు చేస్తున్నారు.

టాక్సీతోసహా డ్రయివరు అరెస్టు

సెంట్రల్ క్రైమ్స్‌స్టేషన్‌కుచెందిన నగర పోలీసునిబ్బంది జహీర్ అహ్మద్ ఖాన్ అనే టాక్సీడ్రయివర్‌ను అరెస్టు చేసి అతడు అపహరించిన టాక్సీని పాత హైదరాబాదు నగరంలోని ఒక దేవిడీలో పాఛీనంచేసుకున్నది.

ఈ టాక్సీ నెంబరు ఎ.పి.టి. 1870 అని హిందూస్థాన్ 1952 మోడల్‌కు చెందినదనీ, దానిఖరీదు రూ. 9 వేలు ఉంటుందనీ నెంబర్ ప్లేట్ కూడమార్చబడిందనీ పోలీసుల కథనం. ఈ కారు యాకుత్‌పురాలోని దేవిడి అవరణలో దాచబడిఉన్నదని తెలుస్తున్నది. తప్పు చాబూత్ర ప్రాంతానికి చెందిన శ్రీ హరిబచన్ సింగ్ ఈటాక్సీ స్వంతదారు. దీనిని నుంచి వేరుచేయబడిన టాక్సీమీటర్ ధూల్‌పేటలోని ఒకని వద్ద ఉంచబడిందట. ఈ టాక్సీ దొంగతనం గురించి పోలీసుల దర్యాప్తు సాగుచున్నది.

తనవిలేఖరి వార్తను తానే ఖండించుకున్న ఎడిటర్

ప్రభుత్వ బలవంతాన 'పాకిస్థాన్ అబ్జర్వర్' పత్రికలో జరిగినవిషయం: కబ్లోలాలపై నేడో రేపో శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మే 8

పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలోను మూర్షు పాకిస్థాన్‌లోని ధాకా రాజషాహిలలో జరిగిన సంఘటనలను గురించి తానువివరంగా రెండుమూడు రోజులలో ప్రకటిస్తానని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో కొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ అన్నారు.

పాకిస్థాన్ డిప్యూటీ హైకమీషనర్ మాల్దాకువెళ్ళి వచ్చిన తరువాత పాకిస్థాన్ పత్రికలు చాలా అసాధారణ వార్తల్నిప్రకటిస్తూమూర్షిదాబాద్‌లో వెయ్యిమందిని చంపారనీ 500 మంది బాలికల్ని అపహరించారనీ యేవేవో వ్రాతలు వ్రాశాయి. మూర్షిదాబాద్ వెళ్ళివచ్చిన పాకిస్థాన్ అబ్జర్వర్ పత్రికా విలేఖరి అక్కడేమీ జరుగలేదని వ్రాశాడు కాని రెండు రోజుల తరువాతతమవిలేఖరివ్రాతలతో తామేకీభవించడంలేదని ఆపత్రికఎడిటర్ వ్రాసుకున్నాడు బహుశా బలవంతం జరిగి ఆతడలా వ్రాయవలసి వచ్చిందేమో అని శ్రీ నెహ్రూ తెలిపారు-

పాకిస్థాన్ డిప్యూటీ హైకమీషనరు ఏప్రిల్ 6 నుండి 7 వరకు మాల్దాలో ఉండి ఆయనకు నిర్ణీతమైన యింటర్వ్యూలన్నీ ఆధికంగా కోరి ఉండడం కొన్ని సంఘటనలకు దారితీసి ఉండవచ్చునని కొందరు సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో డిప్యూటీ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ యేకీభవించారు పాకిస్థాన్ డిప్యూటీ హైకమీషనరు ప్రార్థనలకు వెళ్తున్నానని మసీదులకు వెళ్ళేవాడు మసీదుల్లోకి ముస్లిమేతరుల్ని రానివ్వరు కనుక అడ్డుకాయన యే మే మి ప్రవర్తించాడో తెలిసే అవకాశము లేదని మరో ప్రశ్నకామె అన్నారు. ఆయన మసీదులకు వెళ్ళడము నిర్ణీత కార్యక్రమాంశము కాదని కూడా ఆమె తెలిపారు. మతకలహాలు జరిగి నాయన్న ప్రాంతాలకు పాకిస్థాన్ హైకమీషన్ వారిని రానిస్తే అవర్గము వారు రక్షణకు భారత ప్రభుత్వము మీద ఆధారపడకుండా పాకిస్థాన్ మీద ఆధారపడేతత్వము ఏర్పడగలదు కనుక అలా పాక్ హైకమీషన్ వారిని రానివ్వడము శ్యాయమేనా అని మరో సభ్యుడు ప్రశ్నించాడు. రానివ్వకపోతే అనుమానాలు మరింత పెరుగుతవి కాబట్టి రానివ్వకపోవడం శ్యాయం కాదన్నితాను భావిస్తున్నానని ప్రధాని శ్రీ నెహ్రూ జవాబిచ్చారు.

పాక్ డిప్యూటీ హైకమీషనర్ మాల్దా పర్యటనకై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వము కేంద్రము అనుమతిని పొందిందో లేదో సరిగా తెలియదని ప్రధాని మరో సభ్యుడికి చెప్పారు అనలు అనుమతి పొందాలి. కాని నవ్యమని తోస్తే తామే అనుమతించవచ్చునని కేంద్రము రాష్ట్రాలకు సాధారణ సూచనలుచేసి ఉంది అనికూడా ఆయన అన్నారు.

ప్రముఖ హార్మోనిస్టు శ్రీమాన్ డి. వరదాచార్యుల మృతి

గజవెల్లి, మే 8

తెలంగాణా ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు హార్మోనిస్టులలో ప్రథములుగా పరిగణింపబడి, అనేక ప్రశంసలు పొందిన శ్రీమాన్ డి. వరదాచార్యులు (తిగుళ్ళ) గజవెల్లికి సమీపమునగల అల్లిబాదకు శ్రీరామ నవరాత్రోత్సవ సందర్భంగా వెళ్ళియుండిరి. వారు ఏప్రిల్ 19 వ తేదీ శనివారం సాయంత్రం అల్లిబాదనుండి బయలుదేరి స్వగ్రామమైన తిగుళ్ళకు తన సోదరునితోసహా ధాన్యపు బస్తాలారీలో బయలుదేరి వస్తుండగా విధి వశమున ఆ లారీబోల్తాపడి ఇరువురు సోదరులు ఆకస్మిక మరణమునకు లోనైరి.

శ్రీమాన్ వరదాచార్యులకు తల్లి, భార్య, యిరువురు ఆడపిల్లలు కలరు.

శ్రీమాన్ డి. వరదాచార్యులగారు అటు హిందూస్థానీ, ఇటు కర్ణాటక సంగీతమునకును ఫిడేలు మాదిరిగా హార్మోనియమును చక్కగావాయించగలిగిన సమర్థులు. శ్రీ యాదగిరి క్షేత్రమున వీరికి ప్రతి సంవత్సరము వార్షికము కలదు వీరి మరణము వలన గొప్పలోటు ఏర్పడినదని చెప్పక తప్పదు. వారి మృదుమధుర హార్మోనియం వాద్యమును విని పద్మశ్రీ స్థానం నరసింహారావు వారి వ్రేళ్ళను ముద్దుపెట్టుకొనివారు. సినీనటుడు శ్రీ చిత్తూరు నాగయ్యగారు సూర్యాపేట త్యాగరాజోత్సవములో విగ్గరగా కౌగలించుకొని శాలువకప్పి సన్మానించి ఉన్నారు.

రాక పోకలు

నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి మే 9వ తేదీ ఉదయము రెండుగంటలకు వెర్లూరు చేరుకుని ఉలవలపాడు, బ్రాహ్మణ క్రాకలలో పర్యటించి మే 15వ తేదీ ఉదయము హైదరాబాదు వస్తారు. ఆయన మే16వ తేదీ సాయంత్రము లైలుదేరి కడం, నిర్మల్, కుందల, పోచంపాడులకు వెళ్ళి మే 18వ తేదీ ఉదయము హైదరాబాదు చేరుకుంటారు.

ప్రణాళికలు, పంచాయతీరాజ్య శాఖలమంత్రి డాక్టరు ఎం. చెన్నారెడ్డి మే 12వ తేదీ సాయంత్రము ఆలేరుకు బైలుదేరి వెళ్ళి అదేరోజు హైదరాబాదు వస్తారు.

శ్రీ చెన్నారెడ్డి మే 14 వ తేదీ ఉదయము ఇబ్రహీంపట్నం లైలుదేరి వెళ్ళి మధ్యాహ్నము హైదరాబాదు వస్తారు. మే 17వ తేదీ ఉదయము మేడ్చల్ వెళ్ళి ఆమధ్యాహ్నమే వస్తారు. మే 21వ తేదీ ఉదయమే లైలుదేరి విశాఖపట్నం, మామిన్ పేటలకు వెళ్ళి రాత్రికి వస్తారు. మే 26వ తేదీ ఉదయము జాండూరుకు లైలుదేరి వెళ్ళి అదేరోజు రాత్రి హైదరాబాదు వస్తారు.

రెవిన్యూమంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి మే 9వ తేదీ సాయంత్రం శంషాబాద్ బయలుదేరి వెళ్ళి రాత్రి హైదరాబాదు తిరిగి వస్తారు.

రవాణా, కార్మిక శాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి మే 9వ తేదీ ఉదయము కరీంనగర్ లైలుదేరి వెడతారు. ఆయన వేములవాడ, వరంగల్, పాకాల, రామప్ప, కొలనుపాకలకుకూడా వెళ్ళి మే17వతేదీ మధ్యాహ్నము హైదరాబాదు వస్తారు.

వైజాగ్‌లో పెక్కుచోట్ల కాటక పరిస్థితులు

హాంకాంగ్, మే 8

చైనాలోని పెక్కుప్రాంతాలలో పంటలుచెడి కాటక పరిస్థితులు ఏర్పడే సూచనలు కాన్పిస్తున్నాయని పెకింగ్ రేడియో నిన్న ఒక బ్రాడ్‌కాస్టులో తెలిపింది.

కాటక పరిస్థితులు ఏర్పడటమువల్ల కైంగ్పుతూర్పుచైనా, హిబుంగ్ కైంగ్, మంచూరియాలలో గోధుమవిత్తనాలు చల్లడము ఆగిపోయింది. ఆహార కొరత నివారణకు కూరగాయలు అధికంగా పండించుటకు రైతులు ప్రోత్సహింపబడుతున్నారట.

షన్‌సి రాష్ట్రంలో చలిగాడ్పుల వల్ల గోధుమపంట పాడయిపోకుండా రైతులు అధిక జాగ్రత్త తీసుకుంటున్నారట.

విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాద్, మే 8

తూర్పుగోదావరిజిల్లా రాజమండ్రి తాలూకా కడియమువద్దగల ఇరిగేషన్ సంఘానికి 60 అశ్వశక్తిగల పంపింగ్‌సు సరఫరాచేసే ప్రతిపాదన ఎలక్ట్రిసిటీబోర్డు ఛీఫ్ ఇంజనీరు ఆమోదించి ఖర్చుకై రూ. 27,680 లను మంజూరు చేశారు

నెల్లూరులోని పారిశ్రామిక ప్రాంతానికి విద్యుత్తు సరఫరా చేసే ప్రతిపాదనకూడా ఆమోదించి తత్సంబంధమైన పనులకై రూ. 15,880 లను కేటాయించారు.

మద్రాసులో 'సర్కరామ' సమాప్తి

దాదాపు 5 లక్షల మంది చూచిన విచిత్ర చలనచిత్రం

మద్రాసు, మే 8

మద్రాసులో సర్కరామ ప్రదర్శనాలుమొన్నటితో సమాప్తమయినవి. మొత్తం 4,86,480 మంది ప్రజలువచ్చి ఈ విచిత్ర చలనచిత్రాన్ని చూచారు. వీరిలో 4,75,000వ వ్యక్తికి ప్రముఖ అమెరికన్ సాహిత్య గ్రంథాలు 17 గల పుస్తక భాండారం బహూకరించబడింది. ఈ బహుమానం పొందినవారు ఎగ్మూర్ డ్రామెటిక్ సొసైటీవ్యవస్థాపకులగు శ్రీఆర్. సౌందరరాజన్, 59 సంవత్సరాల వయస్సుగల యీయన అధ్యర్యాన 200 చాకా నాటకాలను ఈ నాటక సమాజంవారు చేశారు.

సర్కరామ జూన్28 నుండి తెరగు ఊరులో చూపుతారు-

నైవేలీ నుండి విద్యుత్తు సప్లయికి ప్రయత్నం

మద్రాసు రాష్ట్రంతో సంప్రదించాడని శ్రీ టి. నాగిరెడ్డి సూచన

హైదరాబాద్, మే 8

నైవేలీ థర్మల్ ప్లాంటు నుండి ప్రస్తుతానికి ఆంధ్రప్రదేశ్‌కు విద్యుచ్ఛక్తి సప్లయిచేసేందుకై మద్రాసు ప్రభుత్వంతో రాష్ట్రప్రభుత్వం వెనువెంటనే సంప్రదింపులు ప్రారంభించాలని రాష్ట్ర కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెలనాగిరెడ్డి సూచనచేశారు.

నైవేలీప్లాంటు మరో నెలలో ప్రారంభింపబడుతుందనీ దానితో మద్రాసు విద్యుదుత్పత్తి రెట్టింపు కాగలదనీ కాబట్టి ఒక ఏడాదివాటు ఆంధ్ర ప్రదేశ్‌కు విద్యుత్తును సప్లయి చేయుట మద్రాసు కొరకష్టం కాజాలదనీ శ్రీ నాగిరెడ్డిఅన్నారు.

ముందుచూపులేనందునే రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తికొరతను ముందుగా రాష్ట్రప్రభుత్వం కనుక్కోలేకపోయిందని ఆయన విమర్శించారు. రాష్ట్రబడ్జెటులో ప్రభుత్వం 8 లక్షలు భూగర్భనర్వేకు, 87 లక్షలు కోల్ ఫార్మింగ్‌కు కేటాయించడాన్ని యీ సందర్భంగా ఆయన ప్రస్తావించారు.

శ్రీ నాగిరెడ్డి శాసనసభా కమ్యూనిస్టు పార్టీకి, స్వతంత్ర ప్రజాస్వామ్య శాసనసభ్యుల సమాఖ్యకు ఉపనాయకుడు.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి లోటును వివరిస్తూ శ్రీ నాగిరెడ్డి యిలాసాగితే మరోపదేళ్లవరకూ వ్యావసాయికంగా పారిశ్రామికంగా రాష్ట్రం ముందుకు పోలేనిపరిస్థితి ఎదురవుతుందన్నారు. పోలెండు, జెకోస్లొవేకియాల నుండి చిన్న పవర్ ప్లాంటుల కొనుగోలుని గురించి డిసెల్ ప్లాంటుల కొనుగోలికై విదేశాలకు వెంటనే నిపుణుల్ని పంపడాన్ని గురించి రాష్ట్ర ప్రభుత్వం యోచించాలని ఆయన సూచించారు. గోదావరీ లోయ ప్రాంతంలో కూడా బొగ్గు గనులున్నాయేమో ప్రభుత్వం పరిశీలించాలని కూడా ఆయన అన్నారు. అణు విద్యుత్కేంద్ర స్థాపనకు తక్షణ చర్యలు గైకొనాలని అభ్యర్థించారు.

విజయవాడ స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంకు

50 లక్షలకు గ్యారంటీ నిలవడానికి మంత్రివర్గ నిర్ణయం

హైదరాబాదు మే 8

విజయవాడ స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంకు తరపున రిజర్వు బ్యాంకుకు 50 లక్షలు గ్యారంటీగా నిలవడానికి రాష్ట్రమంత్రివర్గం నేడు నిర్ణయించింది దీనివలన వ్యవసాయపు పనుల రోజులలో విజయవాడ కోఆపరేటివ్ బ్యాంకు, రిజర్వు బ్యాంకు నుండి ధనం ఋణం తీసుకోవచ్చు.

ప్రయివేటు పెట్టుబడిదారులకు కూడా అవకాశమిస్తూ రాజమండ్రి ఆంధ్రపేపర్ మిల్స్‌ను ఒక జాయింట్ స్టాక్ కంపెనీగా మార్చడానికి కూడా మంత్రివర్గం నిర్ణయించింది. అయితే ప్రయివేటు వ్యక్తులు స్వల్పసంఖ్యలో అనుమతించబడుతారట.

ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, మే 8

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యవర్గ సమావేశము హైదరాబాదులోని మహామండలి కార్యాలయములో ఈనెల 21న సాయంత్రం 4 గంటలకు జరుగును ఈ సమావేశములో మహాసభ అధ్యక్ష నిర్ణయము, స్థలము, మహాసభ తేది నిర్ణయము జరుగును.

ఢిల్లీలో కమ్యూనిస్టుల ప్రదర్శనలు

అరిమెకా రాయబార కార్యాలయం ముందు

న్యూఢిల్లీ, మే 8

అమెరికా తిరిగి అణ్వస్త్ర ప్రయోగాలు ప్రారంభించినందుకు నిరసనగా ఢిల్లీలోనిఅమెరికారాయబారకార్యాలయం ముందు నేడు 700 మంది కమ్యూనిస్టులు ప్రదర్శనలు జరిపారు. పది నిమిషాలపాటు వీరు నినాదాలు చేశారు. తరువాత ప్రదర్శకుల ప్రతినిధి ఒకరు ఒక మెమోరాండాన్ని అమెరికా రాయబార కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ యల్. గ్రుజకు అందజేశారు.

క్షీరసాగర మథన యక్షగానం

విజయవాడ, ఏప్రిల్ 8

శ్రీ కలపటపు హరినారాయణ ఇలా వ్రాస్తున్నారు: విజయవాడ రేడియో కేంద్రం ప్రదర్శనశాలలో ఏప్రిల్ 29 రాత్రి "క్షీరసాగర మథనం" అను కూచిపూడి యక్షగాన ప్రదర్శనం జరిగింది. దీనిని ఆంధ్ర ప్రదేశ్ సంగీతనాటక ఎకాడమీ శ్రీ బందాకనక లింగేశ్వరరావు పర్యవేక్షణ క్రింద నిర్వహించింది. శ్రీ వెంకట్రామ నాట్యమండలి (కూచిపూడి) వారు ప్రదర్శించిన యీ యక్షగానాన్ని శ్రీ దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి రచించారు.

ప్రపథమంగా 7 సంవత్సరముల నుండి 12సంవత్సరకు వయస్సుగల బాల బాలికా బృందము వారిచే నాటక పూర్వ రంగము ప్రదర్శించారు. తర్వాతపాలనముద్రము-మధ్యమశేష తల్పగతుడగు శ్రీ మహావిష్ణు సాక్షాత్కార దృశ్యము అనదృశ్య సన్నివేశాలు. దేవదానవుల పాత్ర పోషణముచానుకి నృత్యము శ్లాఘ్యములు హాలాహల పాత్రధారి ప్రఖ్యాత నటకుడు శ్రీ సంపత్కుమార్ పాత్ర పోషణము. భీభత్స భయానకాభినయము కొనియాడ దగినవి. మోహినీ పాత్రను కుమారి యామిని ధరించినది. వాద్యవిశేషాలు కూడా యథోచితముగ సమర్థింప బడినవి.

ఆంధ్రప్రదేశ్ కళారంగంలోనిది యొక అపూర్వసృష్టి భారతదేశము నందేగాక ప్రపంచరంగంపై ఆంధ్రులు సగర్వంగా తలయెత్తి తమ నాట్యకళాసంపదను ప్రదర్శించుటకిది తొలి ఘట్టము సమైక్యత కొరవడుటనే నింతవరకు ప్రతిభావంతులైన వ్యక్తులు "మనది" అని చెప్పుకోదగిన కళా ఖండాన్నియింతవరకు సృష్టించలేదనియే చెప్పాలి.

ఇప్పుడు ఈ ప్రదర్శనంలో స్త్రీ పాత్ర పురుషులే ధరించారని ఆనేనియ మంగల కూచిపూడివారిని ఖండాంతర ఖ్యాతిగడించిన కుమారి యామినీ కృష్ణమూర్తిని, జానపద నృత్యాలతో దిగ్విజయ యాత్ర సాగించిన శ్రీ విజయనగర సంపత్కుమార్ మ పవాడోకూచిపూడినివీడినినిమారంగాలలో పేరుగడించిన శ్రీ వెంపటి చినసత్యంను ఒక్కరంగంపై, నిలిపిన కీర్తి శ్రీ బందాహరికి దక్కిందని చెప్పాలి. ఈ ఆదర్శంతో ముమ్మందు ఆంధ్రకళాకారులంతా సమైక్యభావంతో నూతన కళాఖండాలను సృష్టించి ప్రపంచ నాటకరంగంపై [illegible] పొందాలనీ ఆంధ్రనాటక సంగీత నాటక ఎకాడమీ వారింకను ఇట్టి నాట్యకళాఖండాలను నిర్వహింప కళాకారులకు తగు ప్రోత్సాహమిచ్చి నాట్య కళోద్ధారకులు కావాలనీ వాంఛిస్తున్నాం."

సెంట్రల్ రైల్వే

నోటీసు

భారత రైల్వేలచట్టం 55, 56 సెక్షన్ల ప్రకారం సికింద్రాబాద్ అన్‌క్లెయిమ్‌డ్ గుడ్స్ ఆఫీసు నోటీసు బోర్డుపై ఉంచబడిన జాబితాలో ఉన్న ఎవరూ క్లెయిము చేయని బట్వాడాకానిపార్సిళ్లు భారతాబ్ధము తరపున 1962 మే 27 వ తేదీ ఆదివారం వాడు ఉదయం 10 గంటలకు వేలం వేయబడును. ఆ వస్తువుల సరైన వర్ణన, నాణ్యత, సంఖ్యను గురించి రైల్వేశాఖ ఎట్టిబాధ్యతను వహించదు. ఏ వస్తువులైనా వేలం నుండి తొలగించే హక్కు రైల్వే అధికారులకున్నది. అమ్మకానికి ఉన్న వస్తువుల్ని సికింద్రాబాద్ గుడ్స్ ఆఫీసులో 1962 మే 26 వ తేదీ శనివారం ఉదయం 11 నుండి 1 గంట వరకు మధ్యాహ్నం 2 నుండి 6 వరకు వచ్చి చూసుకొనవచ్చును.

సెంట్రల్ రైల్వే

నోటీసు

భారత రైల్వేల చట్టం 55, 56 సెక్షన్ల ప్రకారం సికింద్రాబాద్ అన్‌క్లెయిమ్‌డ్ గుడ్స్ ఆఫీసు నోటీసు బోర్డుపై ఉంచబడిన జాబితాలో ఉన్న ఎవరూ క్లెయిము చేయని బట్వాడాకానిపార్సిళ్లు భారతాబ్ధము తరపున 1962 జూన్ 8 వ తేదీ ఆదివారం వాడు ఉదయం 10 గంటలకు వేలం వేయబడును. ఆ వస్తువుల సరైన వర్ణన, నాణ్యత, సంఖ్యను గురించి రైల్వేశాఖ ఎట్టిబాధ్యతను వహించదు. ఏ వస్తువులైనా వేలం నుండి తొలగించే హక్కు రైల్వే అధికారులకున్నది. అమ్మకానికి ఉన్న వస్తువుల్ని సికింద్రాబాద్ గుడ్స్ ఆఫీసులో శాస్త్రాలయం పనిచేసే సమయాలందు వేలానికి రెండు దినాలు ముందునుండి వచ్చి చూసుకొనవచ్చును.

మహత్తరమైన 4 వ సంయుక్త వారం!

"నన్ను వదలి నీవు పోలేవు లే!" "శాలిలేని పూవు విలువలేనిదే"

శృంగార సంగీత ప్రియులు తప్పక చూడవలసిన చిత్రం.

బాబూ మూవీస్ వారి:

మంచి మనసులు

(తెలుగు)

తా: నాగేశ్వరరావు, సావిత్రి, యస్. వి. రంగారావు, జానకి, వాసంతి, రమణారెడ్డి, సూర్యకాంతం, గుమ్మడి, నాగభూషణం.

నిర్మాత: సి. సుందరం దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు

కమల్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్ శ్రీనివాస్ వరంగల్

ఆటలు: 2-30, 6-00, 9-30. ఆటలు: 6-00, 9-30

త దు ప రి మా ర్పు: అ శో క్ - నిజామాబాదు

—శ్రీ ఫిల్మ్స్ విడుదల

10-5-62 నుండి గొప్ప విడుదల

తా: ఎన్. టి. రామారావు, దేవిక, ఎస్. వి. రంగారావు, కన్నాంబ, నాగయ్య, బాలకృష్ణ, పద్మనాభం, రాజశ్రీ, మీనాకుమారి.

సాగర్ హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్ లక్ష్మి వరంగల్

ఆటలు: 2-30, 6-00, 9-30.

సుందర్ - ఖమ్మం మెట్. మోహన్ - నిజామాబాద్. రాజశ్రీ పిక్చర్స్ విడుదల.

11-5-62 శుక్రవారంనుండి విడుదల

ప్రేమ త్యాగముల చక్కగా చిత్రించిన గాథ

జి. కె. ప్రొడక్షన్స్: పవిత్ర ప్రేమ (తెలుగు)

తా: సావిత్రి, బి. సరోజాదేవి, సాహుకార్, జానకి.

దర్శకత్వం: ఎ. భీమ్‌సింగ్ పాటలు: మాటలు: అనిసెట్టి స్టుడియో ఎ. వి. ఎమ్

చిత్రా-సికింద్రాబాద్ ? ? ? హైదరాబాద్

(Bahar) కర్నాటక్ ఫిల్మ్స్ లిమిటెడ్ సికింద్రాబాద్ వారి ద్వారా విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd Golkonda Printing Press Hyderabad A. P.

గోలకొండపత్రిక చందారేట్లు

సంవత్సరమునకు	...	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు. 14/-
మూడు నెలలకు	...	రు. 7/

ఒక పత్రిక వెల 7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,

గోలకొండ పత్రిక.